# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 14, జూన్ 2023 | 16 పేజీలు


## జిల్లాలో నేడు మంత్రి కేటీఆర్ పర్యటన

**వెంకటేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటున్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి**



**సిరిసిల్ల బ్యూరో, జూన్ 13, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు బుధవారం పర్యటించనున్నారు. సిరిసిల్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణానికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డితో కలిసి బుధవారం ఉదయం 9.30 గంటలకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేయనున్నారు.

2లో...



2 లో..

## జాడ లేని చినుకు

- ముందుకు సాగని వ్యవసాయ పనులు
- విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు
- సాగు ప్రణాళికను సిద్ధం చేసిన అధికారులు
- వర్షాలు కురవాలని వరుణ దేవుడికి వేడుకోలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** మృగశిర కార్తె సైతం ప్రస్తుతం రోహిణి కార్తెను తలపిస్తుంది. ఈ నెల 9న మృగశిర కార్తె ప్రవేశించిన సంగతి తెలిసిందే. గత ఐదు రోజులుగా నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఎండ తీవ్రత అదిరిపోతుంది. మృగశిర కార్తెలో సైతం ఎండ తీవ్రత ఉండడం, వేడి గాలులు వీచడంతో జనం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వర్షాలు కురకవపోవడంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. మెట్ట, మాగాణి పంటల సాగుకు విత్తనాలు సిద్ధం చేసి పెట్టుకున్నారు.

## జూన్ 14న నియోజక వర్గ స్థాయిలో వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహణ

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



2 లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జూన్ 14న వైద్య ఆరోగ్య దినోత్సవం నియోజక వర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.






## రాష్ట్రంలో నూతన ప్రాజెక్టులతో జలకళ



2లో...

**తాగునీటికి డోకా లేదు**

**రోళ్లవాగు ప్రాజెక్టు ఒక టిఎంసి నీటితో ఈ ప్రాంత వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూతన ప్రాజెక్టుల నిర్మాణంతో తాగు,సాగునీటికి ఎలాంటి డోకా లేదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బీర్‌పూర్ మండలంలో రూ.136 కోట్లతో 1 టిఎంసి స్టోరేజ్‌తో ఆధునీకరించిన రోళ్లవాగు ప్రాజెక్టును మంగళవారం రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులుతో కలిసి సందర్శించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రాంచందర్‌రావులు ఉన్నారు.







# రాష్ట్రంలో నూతన ప్రాజెక్టులతో జలకళ

మొదటి పేజి తురువాయి..



అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రోళ్లవాగు ప్రాజెక్టును రూ.136 కోట్లతో 1 టిఎంసి స్టోరేజ్‌తో ఆధునీకరణ చేపట్టడం జరిగిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు వృదా అంటున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కలిగే ఉపయోగం జిల్లాలో నిర్మించిన కాలువలు తూములు పండిన పంట కొన్న ధాన్యం లెక్కలతో సహావారంలో చెప్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం గుట్టలు గుట్టలుగా ఉందని ఒక్కో గ్రామంలో 40 వేల క్వింటాళ్ల వరకు దాన్యం పండిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రూ.1.20 కోట్ల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని వ్యవసాయాన్ని వృద్ధిచేసి వ్యవసాయాన్ని పండగల సీఎం మార్చారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కరెంటు ఎందుకు ఇవ్వలేదని కాలువలు ఎందుకు తవ్వివదిలేశారని ప్రశ్నించారు.వెల్గటూర్,ముత్తూనూర్‌కు 14 లిస్టు ఇరిగేషన్లు మంజూరుచేసి 1500 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు.ప్రతినీటి చుక్కను ఒడిసిపట్టే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సాగునీటి పారుదల ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందని అన్నారు.0.5 నుండి 1 టిఎంసి ప్రాజెక్టు చేపట్టడం వల్ల గతంలో రోళ్లవాగు ప్రాజెక్టును ఆరుసార్లు నింపితే నీరు అందేదని నేడు ఒక్కసారి నింపడంతో పంట సాగుకు సరిపోతుందని అన్నారు.అకాల వర్షాల వల్లకట్ట తెగిపోయి పనులు కొంచెం ఆలస్యం జరిగిందని,ప్రకృతి వైపరీత్యాలకు ఎవరు అతీతులు కారని,కరోనా కూడా ఒక కారణం అని అన్నారు.ఎన్నిక సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టే విధంగా జీవన్‌రెడ్డి అనుభవాన్ని అంతా కూడగట్టుకుని విషప్రచారం చేస్తున్నారని ప్రజలు రైతులు గుర్తించాలని అన్నారు.40 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అధికారానికే పరిమితం అయిందని ప్రజల రైతుల అవసరాలు తీర్చలేక పోయిందని తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండ అని అన్నారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జీవన్‌రెడ్డి రోళ్లవాగు ప్రాజెక్టు ద్వారా ఒక టిఎంసి నీరు ఇచ్చి ఓట్లు అడగాలని అనడం సరికాదని గతంలో ఎస్సారెస్పీ పోచంపాడు ప్రాజెక్టులు కట్టినప్పుడు వెంటనే నీళ్లు ఇవ్వడం జరగలేదని ఇందిరా గాంధీని విమర్శిస్తూ రాజకీయాలు చేసిన రోజులు మర్చిపోయారా అని గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కాల్వలు త్రవ్వి ప్రాజెక్టు కట్టడం మర్చిపోయారని నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేసిన ప్రజలకు సాగునీటి వసతులు ఉపయోగంగా మలిచారని అన్నారు.ప్రజలను తప్పుద్రోవ పట్టించే రాజకీయాలు చేయడం మానుకోవాలని ప్రజలకు అండగా ఉన్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల రైతు బంధు సమితి కన్వీనర్ కొలుముల రమణ,రాజేశం,ఎస్ఈ జి అశోక్,మాజీ జెడ్పిటిసి శంకర్,మాజీ మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి,సర్పంచ్ శిల్ప రమేష్,ప్రధాన కార్యదర్శి శీలం రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ వినోద్,ఉప అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, సర్పంచుల, ఎంపిటిసిలు,ఉప సర్పంచ్‌లు,పార్టీ అనుభంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాడ లేని చినుకు

మొదటి పేజి తురువాయి..

చినుకు జాడ లేక సాగు పనులు ముందుకు వెళ్లడం లేదు. ప్రభుత్వం మాత్రం ముందస్తు వానాకాలం పంటలు సాగు చేయాలని నిర్ణయించింది. ఒక నెల ముందుకు జరిపి వానాకాలం పంటలు సాగు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించిన సంగతి తెలిసిందే. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 3న రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముందస్తు వానాకాలం పంట సాగులో భాగంగా విత్తనాలు కూడా చల్లిన సంగతి తెలిసిందే. వర్షాలు మాత్రం వెనక పట్టు పట్టడంతో రైతులు పాలుపోని స్థితిలో ఉండిపోయారు. అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు ప్రతి సంవత్సరం యాసంగి పంట దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. అందుకే ప్రభుత్వం నెల రోజులు ముందుగా వ్యవసాయ పనులు ప్రారంభించాలని ఆదేశించింది. వర్షాలు జాడ లేకపోవడంతో రైతులు వరుణ దేవుడిని వేడుకుంటున్నారు. మరో వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే వర్షాలు కురవాలని రైతులు గ్రామాల్లో వరుణ దేవుడికి పూజలు చేయనున్నారు. వానాకాలం సాగుకు సంబంధించి ఇంత వరకు రైతులు దుక్కులు దున్నలేదు. ప్రతి ఏటా ఈ పాటికి రెండు సార్లు దుక్కులు దున్ని జీలుగు విత్తనాలు చల్లేవారు. భూమి సారవంతాన్ని పెంచేందుకు రైతులు జీలుగు విత్తనాలను వ్యవసాయంలో వినియోగిస్తారు. నేటి వరకు జీలుగు విత్తనాలు చల్లకుండా ఇళ్ల వద్దనే ఉంచారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావాల్సిన రైతులు చేతులు దగ్గర పెట్టుకుని కూర్చున్నారు. సాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేసేందుకు కూడా అవకాశం లేదు. ప్రాజెక్టులో సరిపడా నీరు లేనందున ఎడమ కాలువకు ప్రస్తుతం నీరు విడుదల చేయలేదు. వ్యవసాయ బావుల్లో నీటి మట్టం అడుగంటింది. భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లలో కూడా నీటి మట్టం తగ్గి రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టేందుకు ముందుకు రావడం లేదు. తొందరపడి విత్తనాలు చల్లితే ఎండ తీవ్రతకు రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే రైతులు వ్యవసాయ భూములకు మట్టి, పెంట తరలించి భూసారవంతాన్ని పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. వానాకాలం సాగు మాత్రం ప్రారంభించలేదు. ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వకపోయినా రైతులు బయట మార్కెట్‌లో మేలు రకం విత్తనాలు కొనుగోలు చేసుకుని వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో పరిస్థితులను గమనిస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. అదునులో వర్షాలు కురవకపోతే తమ పరిస్థితి ఏమిటని వాపోతున్నారు. మెట్ట పంటలైన కంది, పెసర, వేరుశెనగ, పత్తి, మొక జొన్న తదితర పంటల సాగు కూడా నేటికీ ప్రారంభం కాలేదు. వర్షాలు రావడం ఆలస్యమైతే రైతులు ఈ ఏడాది మెట్ట పంటల సాగుపై ఆశలు వదులుకోవాల్సిందే. అదునులో మెట్ట పంటలు సాగు చేయకపోతే ఆశించిన పంట దిగుబడి రాదు. దీంతో రైతులు నష్టపోనున్నారు. విత్తనాలు కూడా రైతులు కొనుగోలు చేసుకుని సాగుకు సిద్ధంగా ఉన్నారు. యాసంగిలో వరి అధిక దిగుబడి సాధించినప్పటికీ అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ వానాకాలంలో అదునులో వర్షాలు కురవకపోతే పంటల సాగు ఆలస్యమవుతుంది. ఈ క్రమంలోనే యాసంగి పంట సాగు కూడా జాప్యం జరిగే అవకాశం ఉంది. తిరిగి రైతులు యాసంగిలో అకాల వర్షాలకు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం వానాకాలం సాగు ప్రణాళికను సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సిద్ధం చేశారు. ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలు సాగు చేయాలో నిర్ణయించారు. ముందుగా ప్రణాళికను సిద్ధం చేసి అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచారు. వరి, కంది, పెసర, మొక్కజొన్న, వేరుశెనగ, పత్తి, చెరుకు, ఆయిల్‌ఫామ్, మిర్చి, పండ్లు, కూరగాయలు ఇతర పంటల సాగుకు ప్రణాళిక సిద్ధం చేశారు. పెట్టుబడికి అవసరం ఉన్నందున వానాకాలం రైతుబంధు పథకం కింద పైకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే రైతుబంధు పైకాన్ని ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ వరుణ దేవుడు కరుణిస్తే తప్ప వానాకాలం వ్యవసాయ పనులు ముందుకు సాగే పరిస్థితులు కనిపించడం లేదు.

# మల్యాల సిఐ గా బిల్ల కోటేశ్వర్

**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పలువురు పోలీస్ అధికారులను భారీ ఎత్తున బదిలీ చేసింది. ఈ మేరకు హైదరాబాద్ నార్త్‌జోన్ వన్ పరిధిలోని 38 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ మంగళవారం ఐజి ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా మల్యాలలో పనిచేస్తున్న డి. రమణమూర్తి ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ కాగా, అక్కడి సిఐ బిల్లా కోటేశ్వర్ మల్యాలకు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం రోజు విధుల్లోకి చేరనున్నట్లు సమాచారం.



# జగిత్యాల జిల్లాలో పలువురు ఎస్సైలు బదిలీలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న 7 గురు ఎస్సైలను వివిధ పోలీస్ స్టేషన్‌లకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.కె.కుమారస్వామిని పెగడపల్లి నుండి మల్యాల ఎస్సై-2,నరేష్ జగిత్యాల నుండి గొల్లపల్లి పిఎస్,దత్తాద్రి గొల్లపల్లి నుండి ధర్మపురి పిఎస్,కిరణ్‌కుమార్ ధర్మపురి నుండి కోరుట్ల పిఎస్,సతీస్ కోరుట్ల నుండి పెగడపల్లి పిఎస్,రామచంద్రం జగిత్యాల నుండి జగిత్యాల ట్రాపిక్,రామ్ జగిత్యాల ట్రాఫిక్ నుండి విఆర్ జగిత్యాలకు బదిలీలు అయ్యారు.

# జిల్లాలో నేడు మంత్రి కేటీఆర్ పర్యటన

మొదటి పేజి తురువాయి..

సిరిసిల్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణానికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డితో కలిసి బుధవారం ఉదయం 9.30 గంటలకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10.30 గంటలకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మద్యాహ్నం 12 గంటలకు టిఆర్ఎస్ యూత్ నాయకుడు కొర్రీ అనిల్ కుమార్ వివాహ వేడుకలకు హాజరు కానున్నారు. మద్యాహ్నం 12.20 గంటలకు టిఆర్ఎస్ యూత్ నాయకుడు ఏర్పాటు చేసిన డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంబోత్సవం చేస్తారు. మద్యాహ్నం 1 గంటకు సిరిసిల్ల పట్టణంలోని టిఆర్ఎస్‌వి నాయకుడు శ్రీనివాస్ యాదవ్ వివహానికి హాజరు, మద్యాహ్నం 1.15 గంటలకు చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన పాలకవరం ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్నారు. మద్యాహ్నం 2.30 గంటలకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో సిసి కెమెరాల ప్రారంబోత్సవం చేయనున్నారు. మద్యాహ్నం 3 గంటలకు తంళపల్లి మండలం మండెపల్లి శివారులో ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంబోత్సవం చేయనున్నారు. మంత్రి కెటిఆర్ పర్యటనకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## జూన్ 14న నియోజక వర్గ స్థాయిలో

# వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహణ

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

జూన్ 14న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య దినోత్సవం నియోజక వర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు, పెద్దపల్లిలో ఉదయం 9గంటలకు మాత, శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశామని, అనంతరం ఉదయం 10గంటలకు నందన గార్డెన్స్‌లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గోదావరిఖనిలో ఉదయం 9గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం, అనంతరం లక్ష్మీనర్సింహ గార్డెన్స్‌లో కార్యక్రమం ఉంటుందని, మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అనంతరం ఉదయం 10గంటలకు ఆసుపత్రి ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.

# విద్యాసంస్థల ప్రతి వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉండాలి

**స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవర్,యాజమాన్యంపై కేసులు నమోదు చేస్తాం**

**స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలి**

**ఎట్టిపరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదు**

**జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణలో పాఠశాలలు ప్రారంభమైన సందర్బంగా స్కూల్ బస్సుకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ట్రాఫిక్,రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఈమధ్య కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ముఖ్యంగా స్కూల్ బస్సులకు సంబంధించి బయట జరుగుతున్న ప్రమాదాలు దృష్ట్యా స్కూల్స్ బస్ డ్రైవర్స్‌కి ట్రాఫిక్,రోడ్ సేఫ్టిపై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.రోడ్డు ప్రమాదాలలో డ్రైవర్లు నిర్లక్ష్యం,అతివేగంగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు ఉండాలని,సరైన కండీషన్‌లో ఉందో లేదో చూడాలని,వాహనానికి చిన్న ప్రమాదం జరిగినా డ్రైవర్,యాజమాన్యానిదే బాధ్యతఅని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పిల్లలురోడ్డు దాటాల్సి వచ్చినప్పుడు హెల్పర్ తప్పక దాటించాలని,వర్షాకాలంలో బస్సు బ్రేక్,లైట్స్,ఇండికేటర్స్,పార్కింగ్‌లైట్స్,వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకోవాలని మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ నడపకూడదని ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని ఫిట్‌నెస్‌లేని స్కూల్ బస్సులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు,ట్రాఫిక్ ఎస్సై రామ్,పోలీస్ సిబ్బంది స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సారథ్యంలో సంక్షేమానికి పుట్టినిల్లు తెలంగాణ రాష్ట్రం...

- సంక్షేమాలలో మహిళలకే ప్రాధాన్యత...
- రూ.13 కోట్లు బ్యాంకు లింకేజ్ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందజేత
- 7 వేల కోట్లు అంగన్వాడీలకు కేటాయించింది మన ప్రభుత్వమే
- శాసన సభ్యులు చెన్నమనేని రమేష్





**వేములవాడ, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి సారథ్యంలో సంక్షేమానికి పుట్టినిల్లు తెలంగాణ రాష్ట్రం అని వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో నియోజకవర్గ స్థాయి మహిళా సంక్షేమ దినోత్సవ ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు వర్గాలపైన దృష్టిసారించారని ఒకరు రైతు అయితే మరొకరు మహిళ అని, ఈ రెండు వర్గాలు అభివృద్ధి చెందినట్లయితే రాష్ట్రం అభివృద్ధి చెందినట్లే అని మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ఐసిడిఎస్‌కు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి 19 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటే 12 వేల కోట్లు మాత్రమే ఇచ్చి మిగిలిన ఏడు వేల కోట్లు ఇవ్వలేమని మన ప్రభుత్వానికి చెబితే మన ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో ఐసిడిఎస్ కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశ్యంతో 7 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందన్నారు. స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత గణనీయంగా శిశు మరణాల రేటు తగ్గిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నమోదైందని, మాతృ మరణాల రేటు కూడా గణనీయంగా తగ్గిందన్నారు. తక్కువ బరువుతో పుట్టే పిల్లల శాతం 18 ఉండగా ప్రస్తుతం 13.9 కి చేరిందని చెప్పారు. లింగ నిష్పత్తిలోనూ 1007 నుండి 1049కి మెరుగుపడిందని చెప్పారు. మహిళలు పొదుపు చేయడంలోనూ 59.5 శాతంగానే ఉండగా ప్రస్తుతం 84.4 శాతానికి మెరుగు పడ్డారని అన్నారు. ఇవన్నీ తెలంగాణలో సాధించిన గణనీయమైన అభివృద్ధిని సర్వే చేసి కేంద్ర ప్రభుత్వమే నిర్ధారించిందని ఆయన చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో గడిచిన మూడేళ్లలోనే 7918 లబ్ధిదారులకు 79 కోట్ల కళ్యాణలక్ష్మి పథకం నిధులు అందజేశామన్నారు. 852 కోట్ల పెన్షన్లు కూడా ఇచ్చామని చెప్పారు. ప్రతి ఇంటికి 542 కోట్లు రూపాయలతో మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని కూడా అందజేస్తున్నామని చెప్పారు. 9839 మందికి తొమ్మిది కోట్ల కేసీఆర్ కిట్టు కూడా అందజేశామన్నారు. 9 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు కూడా అందించామని మహిళల కోసం అన్నారు. వచ్చే దళితబంధులో ఒక 50 శాతం మహిళలకు ఇస్తామని హామీ ఇచ్చారు. 1200 మందికి డబుల్ బెడ్‌రూం, గృహలక్ష్మి, ఇంటి స్థలాలను మహిళలకు అమలు చేస్తామన్నారు. జూలై మాసంలోగా అమలు చేసి తీరతామని హామీ ఇచ్చారు. అనంతరం మేడిపల్లి మండలంలోని 849 మహిళా సంఘాలకు 1.76 కోట్ల వడ్డీలేని రుణాలను అందజేశారు. అలాగే నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 13 కోట్ల రుణాలను అందజేశారు. ఇద్దరికి వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిళ్ల ఇద్దరికి, వాకింగ్ స్టిక్ ఒకరికి, కుష్టు వ్యాధిగ్రస్తులకు సెల్‌ఫోన్‌తో పాటు కిట్ అందజేశారు. అనంతరం మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యం, పంచాయతీరాజ్, వ్యవసాయం, రెవెన్యూ, విద్యా, పోలీసు, రవాణా, మున్సిపల్, ఎక్సైజ్ ఇతర ప్రభుత్వ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబుతో పాటు ప్రజాప్రతినిధులు కలిసి సర్టిఫికెట్ అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీటీసీలు యేష వాణి, మ్యాకల రవి, ఎంపిపిలు గంగం స్వరూప, దోనకంటి ఉమాదేవి, బైరగోని లావణ్య, బూర వజ్రమ్మ, జవ్వాజి రేవతి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదగిరి రమ్య, గుందారపు సౌజనసయ, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, అంగన్వాడీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరి

- ప్రమాదాలు జరిగితే డ్రైవర్లు, యాజమాన్యంపై కేసులు నమోదు
- మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



విద్యార్థులను పాఠశాలకు తీసువచ్చే సమయంలో తిరిగి ఇంటికి చేర్చే సమయంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులు ప్రయాణం కొరకు ఉపయోగించే వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరిగా తీసుకోవాలని, సర్టిఫికేట్ లేని వాహనాల వలన ప్రమాదాలు జరిగితే డ్రైవర్లు, యాజమాన్యంపై కేసులు నమోదు చేయబడునని మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణం లోని కీర్తి ఫంక్షన్ హాల్‌లో మెట్‌పల్లి పోలీస్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ మేరకు డిఎస్పి మాట్లాడుతూ ప్రభుత్వా ఆదేశాల మేరకు తెలంగాణ లో పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా స్కూల్ బస్సుకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు రోడ్ సెఫ్టీపై అవగాహన కల్పించారు. స్కూల్ బస్సులకి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గి ఉండాలని బస్సు సరైన కండిషన్‌లో ఉందో లేదో ముందో జాగ్రత్తపడాలని, వర్షాకాలంలో డ్రైవర్ అప్రమత్తంగా లేకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్కూల్ బస్సుల్లో చిన్న పిల్లలే ప్రయాణిస్తారాని చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవర్లు, యాజామాన్యంపై కఠినంగా చర్యలు తీసుకొబడునని తెలిపారు. పిల్లలని స్కూల్‌కి తీసుకుని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకుని వెళ్ళే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక, ముందు చూసుకున్న తరువాతనే వారిని బస్సు నుండి దింపాలని, పిల్లలు రోడ్డు దాటవలసి వస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనం నడపాలని, నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డివిజన్ నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్, ఆర్టీఎ ఆధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ సీజ్ చేస్తామని తెలిపారు. అనంతరం డా. అంజిత్ సిపిఆర్‌పై అవగాహన కల్పించి ప్రథమ చికిత్స ఎలా అందించాలనే ఆంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ, ఎస్సైలు శ్యామ్‌రాజ్, మన్మధరావు, ఇబ్రహీం పట్నం ఎస్సై ఉమాసాగర్, మల్లాపూర్ ఎస్సై నవీన్, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రంజిత్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకుడదు

- మున్సిపల్ కమీషనర్

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



నర్సరీ సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకుడదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోబడునని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని రేగుంట వార్డులో నర్సరీని మున్సిపల్ కమీషనర్ పరిశీలించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 19న హరితోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం ఉన్నందున నర్సరీ పక్కన ఖాళీ స్థలంలో మొక్కలు నాటేందుకు ఫిట్టింగ్ చేయించి మొక్కలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నర్సరీలో పనిచేసే సిబ్బంది పర్మిషన్ లేకుండా విధులకు గైర్హాజరైన, విధుల్లో నిర్లక్ష్యం చేసిన తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు. రాబోయే వర్షకాలంలో మొక్కలు నాటేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ముజిబ్, అనిల్, జనార్ధన్, హరితహారం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమ దినం కాదు... సంక్షోభ దినం

- టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందని మహిళా సంక్షేమ దినం నిర్వహిస్తుందని, ఇది మహిళా సంక్షేమ దినం కాదు... సంక్షోభ దనిమని టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ అన్నారు. టిఎల్‌పి ఆధ్వర్యంలో గోదావరిఖని కోర్టు పక్కన తెలంగాణ పోరాట వీర వనిత చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు, తెలంగాణ రాష్ట్ర సాధనలో రోడ్లెక్కి వంట వార్పు చేసి తెలంగాణ మహిళలకు కెసిఆర్ తీవ్రమైన ద్రోహం చేశారని అన్నారు. తెలంగాణ మంత్రి వర్గంలో మహిళల జనాభా ప్రాతిపదిక మీద 6గురికి మంత్రి పదవులు ఇవ్వాలి కానీ ఇద్దరికే ఇచ్చి ద్రోహం చేశాడని చెప్పారు. దళిత మహిళ రాష్ట్రపతిగా పోటీ చేస్తే ఆమెకు మద్ధతు ఇవ్వలేదని, దళిత మహిళలకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఇవ్వలేదని అన్నారు. మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తామని చెప్పి ఒక్కరిని కూడా ఇప్పటి వరకు చేయలేదని అన్నారు. రనకార్యక్రమంలో నాయకులు భాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చెరుకు పైడి, జి.అఖిల్ వర్మ, ఎన్.మోహన్ రెడ్డి, కుమారస్వామి, కిషోర్ నాయక్, జక్కం కవిత, పొన్నం రజిత, ఫాతిమా, రాగం సునీత, పెండ్లి కుమారి, అలగం రజిత, సుగుణ, ఈ.లక్ష్మి, ఎం.రాజేశ్వరీ, నూనె కనకలక్ష్మి తదితరులున్నారు.



# సర్పంచ్ సంవాద్ కార్యక్రమంలో ప్రసంగించిన ఆత్మనగర్ సర్పంచ్

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

క్వాలిటి కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన సర్పంచ్ సంవాద్ కార్యక్రమంలో మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ మంగళవారం పాల్గొని సంబంధితాంశాలపై ప్రసంగించారు. ఈ మేరకు ఆత్మనగర సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలు అంటే భారతదేశం, పట్టణాలు కాదు అని గ్రామ పంచాయితీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలి, డిజిటలేజేషన్ చేయాలని ఆధార్, రేషన్, పెన్షన్‌లలో మార్పులు వంటి పనులు గ్రామ పంచాయితీలలో జరగాలని తెలిపారు. చాలా విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమంలో తెలంగాణ గ్రామంలో ఎన్నో గొప్ప మార్పులు వచ్చాయని తెలిపారు. ఫండ్స్ విషయంలో ప్రస్తుత జనాభా ప్రతిపాదికన అల్లోకేషన్ జరగాలని, గ్రామ పంచాయితీలకు పూర్తి స్వేచ్ఛ ఉండాలని తెలిపారు. సకాలంలలో బిల్లులు చెల్లించాలని గ్రామ పంచాయితీ సిబ్బందికి నేరుగా కే ంద్రం నుండి జీతాలు చెల్లించాలని తెలిపారు.

## గాయత్రి విశ్వకర్మ దేవాలయానికి 2ఎకరాల భూమికై ఎమ్మెల్యే హామి

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం, వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. విశ్వకర్మ చేయు వృత్తికి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటన చేయడం హర్షనీయమని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, తనయుడు సంజయ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. సంఘ సభ్యులు గాయత్రి విశ్వకర్మ దేవాలయానికి 2ఎకరాల భూమి కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆలయ నిర్మాణానికి రెండు ఎకరాల భూమి ఇస్తానని హామి ఇచ్చారు. ప్రభుత్వం నుండి విశ్వకర్మకు అందించే రూ. లక్ష కుల సంఘ సభ్యులందరికి వచ్చేలా చూడాన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, వార్డు కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్, విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరవరప్రసాద్, బొమ్మెన విజయ్, కార్పెంటర్ సొసైటీ అధ్యక్షుడు విజయ్, నాయకులు లక్కాకుల సద్గుర, వనతడుపుల మురళి, రాధారపు సత్య నారాయణ, చెక్కపల్లి రాజం, గుండోజీ మారుతి, గుండారపు గంగాధర్, గాండ్లోజి రాజన్న తదితరులు పాల్గొన్నారు.



**భవన నిర్మాణానికి ప్రొసిడింగ్ అందజేత**

ఆర్ఎంపీ, పీఎంపీ భవన నిర్మాణానికై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు రూ. 5లక్షల విలువ గల ప్రొసిడింగ్ పత్రాన్ని సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల సంజయ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# నిబంధనల అమలుపై ఎవరి దారి వారిదే

**-కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి**

**కంతి హరికుమార్**

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థుల రుసుము వివరాలను గవర్నింగ్ బాడీ అమోదం పొంది ఆ వివరాలను పాఠశాలల నోటీస్ బోర్డులపై అతికించాల్సి ఉండగా ఆయా పాఠశాల యాజమాన్యం తమ దారి తమదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారాని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కంతి హరికుమార్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఫీజులు, విద్యార్థుల ప్రవేశాలు, పాఠ్యపుస్తకాల అమ్మకాలు వంటి వాటిలో ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారాని ఆరోపించారు. ఫీజుల వసూళ్ళు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాలని వాటిని నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలన్న నిబంధలను మెజారిటి ప్రైవేట్ పాఠశాలలు పాటించడం లేదని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యా సంస్థల ప్రారంభానికి మూడు నాలుగు రోజుల ముందు నుంచే నిబంధనలు పాటించాలని లేదంటే చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం సర్వసాధారణమైనదనే విమర్శలు విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల నుంచి వ్యక్తం చేస్తున్నారాని తెలిపారు. ప్రస్తుతం కొత్త విద్యా సంవత్సరంలో నిబంధనల అమలుపై జిల్లా విద్యాశాఖ ఏపాటి పర్యవేక్షణ చేస్తుందో ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు గమనిస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల పుస్తకాలు, నోట్‌బుక్‌లు, యూనిఫాంలు, బూట్లు వంటివి అమ్మ వద్దని ప్రభుత్వ నిబంధనలున్న నియోజకవర్గంలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెజారిటి పాఠశాలల్లో వాటి అమ్మకాలు ప్రతి విద్యాసంవత్సరం ఆరంభంలో నిరాటంకంగా కొనసాగుతున్నాయని, ప్రస్తుతం యూనిఫాం, పుస్తకాల పేరుతో వేల రూపాయాల్లో వసూలు చేస్తూ వ్యాపారానికి తెరదీశారానే ఆరోపణలు తల్లిదండ్రుల్లో నెలకొన్నాయని తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఆయా ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల పేరిట ఇష్టారాజ్యంగా వసూళ్ళకు పాల్పడకుండా పర్యవేక్షించాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణ కేంద్రానికి చెందిన మున్సిపల మాజీ చైర్మెన్ ఎండి.రఫీ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఆమె కుటుంబాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అంత్యక్రియలో పాల్గొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, నయీం, యూత్ అధ్యక్షుడు ఎండి.రిజ్వాన్, నాయకులు బారీ, సలీం, ముజ్బిత్, నవీద్, తహసీన్, అబ్బు, జీబాన్, సోయబ్, వసీద్, ఇంతియాజ్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## నొప్పులు వస్తున్న మహిళకు డెవలరీ చేసిన 108 సిబ్బంది

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలో ఉదయం 4గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు వస్తున్నాయని 108సిబ్బందికి ఫోన్ చేశారు. సంఘటన స్థలానికి వెళ్లిన అజహర్, పైలెట్ నర్సింగరావులు ఆ మహిళకు పురుడు పోయగా బాబుకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డలు క్షేమంగా ఉండగా, మెరుగైన వైద్య సేవల కోసం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పురిటినొప్పులతో ఉన్న మహిళకు డెవలరీ చేసిన సిబ్బందిని పలువురు అభినందించారు.

## రక్తదానంలో జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్న మెట్‌పల్లి ప్రాంత వాసులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడని అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అంటూ కొంతమంది యువకులు స్వచ్ఛందంగా యువజన సంఘాలుగా ఏర్పాటు చేసుకుని అత్యవసర సమయంలో రక్తదానం చేస్తూ ఇతరులతో చేయిస్తూ మెట్‌పల్లి ప్రాంత వాసులు జగిత్యాల జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నారు. అత్యసర సమయంలోనైనా, ఏ సమయంలోనైనా ఎక్కడైనా రక్తం అవసరమైతే వెంటనే స్పందించి సోషల్ మీడియా ద్వారా ఒకరి నుండి మరొకరికి సమాచారం తెలుపుతూ పెషెంట్‌కి కావల్సిన రక్తదాతలను బ్లడ్ బ్యాంక్‌కి పంపి రక్తదానం చేయిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. మెట్‌పల్లి, పరిసర గ్రామ ప్రజలకు రక్తదానం గురించి అవగాహన కల్పించడం కోసం 18సం.ల నిండి 45కిలోల బరువు ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని ఇంటింటా ప్రచారం చేస్తూ బ్లడ్‌డొనేషన్ క్యాంప్, బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్ క్యాంప్‌లు వివిధ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుంది. రెండు సంవత్సరాల క్రితం మెట్‌పల్లి పట్టణంలో బ్లడ్ బ్యాంక్ లేక రక్తం అవసరమైతే జగిత్యాల వరకు వెళ్ళి రక్తం తెచ్చుకొనే పరిస్థితి ఉండేదని కానీ ఇప్పుడు మెట్‌పల్లి పట్టణంలోని ప్రైవేట్ బ్యాంక్ ప్రారంభించడం వలన మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, రాయికల్, భీంగల్, పరిసర ప్రాంత ప్రజలకు ఏ సమయంలో అయినా రక్తం అవసరమైతే వెంటనే బ్లడ్ బ్యాంక్‌కు వచ్చి రక్తం బదులుగా ఇచ్చి తమకు కావాల్సిన రక్తం తీసుకెళ్ళడం జరుగుతుంది.

### జనహితం స్వచ్ఛంద సంస్థతో ఎంతో మందికి రక్తదాన సేవలు : జెడి సుమన్, వ్యవస్థాపకులు



2016సం.లో కొంత మంది మిత్రులతో కలిసి జనహితం స్వచ్ఛంద సంస్థను స్థాపించి కొన్ని వందల మందికి మెట్‌పల్లి, జగిత్యాల, కరీంనగర్, హైదరాబాద్ వంటి ప్రదేశాలలో రక్తదానం చేయించాం. కొంత మందితో ప్రారంభమైన ఇట్టి సంస్థ ఇప్పుడు కొన్ని వందల మందికి సేవలు అందించడం చాలా సంతోషంగా ఉంది.

### ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి రక్తదానం చేయవచ్చు : ఎనుగందుల ఉదయ్‌కుమార్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్



18సం.లు నిండి 45కిలోల బరువుండి ఆరోగ్యంతో ఉన్న ప్రతి వ్యక్తి ఎవరికైనా రక్తదానం చేయవచ్చు. ఎవరికైతే రక్తం అవసరం అయితే ముందుగా వారికుటుంబంలోనే అవగాహన కల్పిస్తూ రక్తదానం చేయిస్తున్నాం. బ్లడ్ గ్రూప్ తెలియని వాళ్ళకు గ్రూపింగ్ టెస్ట్ చేయించి అవసరం అయిన సమయంలో వాళ్ళతో రక్తదానం చేయిస్తున్నాం.

## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



మండల వనరుల కేంద్రం నుంచి పలు ప్రభుత్వ పాఠశాలకు నూతన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి బూక్యబన్నాజీ తెలిపారు. వాటిని ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాఠశాలలకు తీసుకొని వెళ్లినారు. షెడ్యూల్ ప్రకారం అట్టి పుస్తకాలను విద్యార్థులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందించాలని తెలిపారు. మొత్తం సుమారు ఇరవై ఆరు వేల పుస్తకాలకు గాను మూడు వేల తొమ్మిది వందల మంది హైస్కూల్ విద్యార్థులకు నాలుగు వేల ఆరు వందల తొంభై మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మొదటి దశలో పుస్తక పంపిణీ చేపట్టామని, మరో దఫాలో మిగతా పాఠ్య పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇట్టి పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, తుమ్మ రాజేందర్, రమాదేవి, సాయి కుమార్, సిఆర్‌పిలు పర్శ రాములు, దేవ రాజు, జయంతి, రాజు తదితరులున్నారు.

# ప్రపంచ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం

*నకిరేకల్, జూన్ 13, ప్రభాతవార్త:*




ప్రపంచ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఆర్అండ్బి బంగ్లా ఆవరణలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో బాలలకు చదువులు అందించడం ద్వారానే చక్కని భవిష్యత్తు ఇవ్వగలమని నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్ అన్నారు. బాలల హక్కులు, చట్టాలను గురించి వివరించారు. ఏ రూపంలో అయిన వారి బాల్యాన్ని హరించివేసి హుందాగా బతకడాన్ని అణచివేసే ఏ చర్య అయిన వారి మానసిక, శారీరక, భౌతిక అభివృద్ధికి ఆటంకం కలగజేసేదిగా ఉండే ఏ పనిలోనైనా పిల్లల్ని వినియోగించడం బాల కార్మికత కిందకు వస్తుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవ ఈ సదస్సులో తెలిపారు. పట్టణంలోని ప్రతిషాప్ యజమానులు, ఇటుక బట్టీల యజమానులు మెకానిక్ షాపుల వారు అందరూ కూడా 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని వారిని బడికి పంపేటట్లు వారి తల్లీదండ్రులకు చెప్పాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్స్ పి. ప్రకాశ్‌రావు, పోతుల మల్లయ్య మరియు వెంకన్నలు పాల్గొన్నారు. పేదరికం సామాజిక భద్రతలేమి బాలకార్మిక వ్యవస్థకు ప్రధాన కారణా లుగా ఉన్నాయని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్సై గోపికృష్ణ, జెవివి బాధ్యులు వి. నగేష్, బి. సుధాకర్, పట్టణ ప్రజలు పాత్రికేయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌కు వినతి

*మర్రిగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌ను మంగళవారం మర్రిగూడ మండల గౌడ సంఘం నాయకులు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఎం కెసిఆర్ కుల వృత్తిదారులకు అందజేస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం ధరఖాస్తుల్లో గీత వృత్తిదారులకు అవకాశం కల్పించకపోవడం పట్ల నిరాశ తెలిపి వినతిని అందజేశారు. నియోజవర్గంలో అధిక జనాభా కలిగిన గౌడ కులస్తులను కుల వృత్తి ఆర్థిక సహాయం పథకంలో చేర్చేందుకు తక్షణం కృషి చేయాలని గౌడ సంఘం నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అధికారకంగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాలన్నారు. అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు పందుల రాములుగౌడ్, ఉపాధ్యక్షులు కుక్కదపు ముత్యాలు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు లింగంగౌడ్, మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెరుకు శ్రీరాములుగౌడ్, గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు అయితగోని యాదగిరిగౌడ్, గునిగంటి యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు దుస్తువుల దగ్ధం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని ఆనంద్‌నగర్‌లో గల క్షత్రియ సంఘంలో డంప్ చేసిన అమ్మకానికి ఉన్న దుస్తువులు ప్రమాదశావత్తు దగ్ధమయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున సంఘంలో ఒక్కసారి మంటలు చెలరేగడంతో స్పందించిన స్థానికు ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం అందజేశారు. పట్టణంలోని కల్లూర్‌రోడ్‌కు చెందిన శ్రీనివాస్ తన అన్నదమ్ముళ్లకు చెందిన సుమారు 2నుండి 3లక్షల విలువగల అమ్మకానికి ఉంచిన దుస్తువులు సంఘంలో స్టోర్ చేశారు. దీంతో ప్రమాదవశాత్తు బట్టలకు నిప్పంటుకొని పూర్తి దగ్ధమయ్యాయి. ఫైర్‌సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలార్పి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. ఆర్థికంగా నష్టపోయిన వారిని ఆదుకోవాలని సంఘ సభ్యులు కోరుతున్నారు.

# ఫలితాలపై అందోళనతో విద్యార్థిని ఆత్మహత్య

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

ఇటీవల సెంట్రల్ యూనివర్శిటీకి సంబంధించిన ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్రాసిన ఇంటర్మీడియట్ విద్యార్థిని ఎంట్రెన్స్‌లో సీటు రాదేమోనని భావించి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మల్లాపూర్ మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఖమ్మంకు చెందిన జొన్నలగడ్డ కృష్ణ-నిర్మల దంపతులు తమ ఇద్దరు కూతుళ్ళతో కలిసి గత పది సం.ల క్రితం మల్లాపూర్ మండలంలోని ధర్మారం గ్రామంకు వలస వచ్చి స్థిరపడగా కృష్ణ మేస్త్రీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా కృష్ణ చిన్న కూతురు శ్రావణి(17) ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని కళాశాల సీటు కోసం ఎ ంట్రెన్స్ ఎగ్జామ్స్ రాయగా ఈ క్రమంలో అందులో సీటు రాదేమోనని భావించి మానసిక ఆందోళనకు గురై ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందింది. కాగా మృతురాలి తల్లి నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**...ఎంఏఓ**

*చండూరు,13జూన్,ప్రభాతవార్త:*



డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య అన్నారు. చండూరులో విత్తన దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పత్తి విత్తనాలను క్రయవిక్రయాలు చేసే డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, ఎరువుల దుకాణం లైసెన్స్‌లు, వ్యాలిడిటీ, విత్తనాలకు సంబంధించిన బిల్లులు, ఇతర దస్త్రాలు ఉంటేనే క్రయ విక్రయాలు జరపాలని,లేనిచో విత్తన చట్టాన్ని అనుసరించి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతు సోదరులు విత్తనాల లైసెన్స్ ఉన్న దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి,సంబంధిత బిల్లును, ఖాళీ ప్యాకెట్‌లను సీజన్ మొత్తం అయిపోయేవరకు భద్రపరుచుకోవాలని కోరారు. నాగలి సాలు తడిసేంతవరకు వర్షం పడినప్పుడు మాత్రమే విత్తనాలు వేసుకోవాలని,లేనిచో విత్తనాలకు పెట్టే పెట్టుబడి పెరుగుతుందని అన్నారు.

# అలుగునూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా చిందం మల్లేశం...

**-నూతన కార్యావర్గం ఏకగ్రీవంగా ఎన్నిక**

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా చిందం మల్లేశం,గౌరవ అధ్యక్షులుగా పురంశెట్టి అనోహర్,ఉపాధ్యక్షులు సల్ల జితేందర్,ప్రధాన కార్యాదర్శి చిందం మహేశ్ ,సహాయ కార్యాదర్శి సి.హెచ్.మల్లేశ్, కోశాధికారి జి.హెచ్ మల్లేశం, ముఖ్య సలహాదారులు సల్ల కిష్టయ్య,చిందం కనకయ్య,కార్యావర్గ సభ్యులుగా చిందం సంపత్, చిందం రాజయ్య,సల్ల కనయ్య,చిందం చంద్రయ్యలు ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

*మర్రిగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య శాలలో నిర్వహించే వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బడుగుల జన్మదిన వేడుకలు

*మర్రిగూడ, జూన్ 13 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రాజాపేట గ్రామపంచాయితీ పరిధిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన జన్మదినం సందర్భంగా ఆయనకు శుభా కాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బడుగుల లింగయ్య యాదవ్‌ను సూర్యాపేటలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో దళిబంధు జిల్లా కమిటీ డైరెక్టర్ లఫంగి నర్సింహా, మాజీ ఎంపిటిసి మారగోని రామన్నయాదవ్, తోటకూరి శంకర్, మాడెం వెంకటయ్య, వల్లంల సంతోషియాదవ్, సీతా నర్సింహా, నున్న గోపుల గిరి, తొడేటి యాదయ్య, ఇస్తారి, వరుణ్, అనిల్, శ్రీను, మైదులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి గురుకులంలో డిగ్రీ ప్రవేశాలు

*నాగార్జున సాగర్, జూన్ 13, ప్రభాతవార్త :*

బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాల ప్రక్రియ మహాత్మ జ్యోతిభా పూలే వెనుకబడిన తరగతుల బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలను ఈనెల 12 నుంచి 17వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రజనీకాంత్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో బిఏ, బికాం, బిఎస్సిలలో చేరడానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ర్యాంక్ సాధించిన విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులు వెంటనే కళాశాలలో రిపోర్ట్ చేయాలని ఆయన కోరారు.

# షార్టు సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*

మండలంలోని జోగిన్‌పల్లి శివారులో గల ఎస్ఎల్.ఎన్.ఎస్ రైస్ మిల్ విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం మంగళవారం జరిగింది. అగ్నిప్రమాదం 30వేల గన్ని బ్యాగ్‌లు అగ్నికి ఆహుతయ్యాయి. సూమారు 30లక్షల ఆస్తి నష్టం వచ్చినట్లు రైస్ మిల్ నిర్వహకులు తెలిపారు.

# రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమచేయాలని

**సీపిఐ డిమాండ్...**

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలోని సీపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆద్వర్యంలోజనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి హజరై మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో పండించిన వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకాలు జరిగి రెండు నెలలు కావస్తున్న కానీ ఇంతవరకు రైతుల ఖాతాలలో డబ్బులు జమ కాకపోవడం వలన రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇది పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం రైతులను విస్మరిస్తుందని అనడానికి ఉదాహరణ.రైతులపై పట్టింపు లేని ప్రభుత్వంగా పాలన సాగిస్తుందని ఇలాగైతే రైతు వ్యతిరేక ప్రభుత్వంగా చరిత్రలో మిగిలిపోతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో మండల సహాయ కార్యదర్శి సూరం మల్లేశం, సీపిఐ గ్రామశాఖకార్యాదర్శి సాయిల్ల తిరుపతి రైతు సంఘం నాయకులు కాంతాల తిరుపతిరెడ్డి ,సకినాల సత్యయ్యకిష్టయ్యలు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# మహిళల సంక్షేమానికి కృషి

## -మానకొండూర్‌లో మహిళల సంక్షేమ దినోత్సవ సంబరాలు





*మానకొండూర్, ప్రభాతవార్త :*

మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి వేడుకల్లో భాగంగా మహిళల సంక్షేమ దినోత్సవం సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులకు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరణ సందర్భంగా ఉత్సవాలు ఎందుకు జరుపుకున్నారని ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకోసం ఎన్నో ఉద్యమాలుచేసి, కొట్లాడి తెచ్చుకున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అందుగ్గాను దశాబ్ధి ఉత్సవాలు గర్వంగా జరుకుంటున్నామని తెలిపారు. ఒంటరి మహిళలకు అండగా ఉండాలని ఆలోచించిన గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నాడు ఉమ్మడి పాలనలో తెలంగాణ ఎట్లా ఉండేది, నేడు రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ ఎట్లా ఉందో మనకళ్లకు కనబడుతోందన్నారు.తెలంగాణ మహిళలకోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తెలంగాణ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, రెసిడెన్షియర్ పాఠశాలలో ఒక్కో విద్యార్థిపై లక్షల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాకముందు 200ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు నేడు 1000పాఠశాలలుగా రూపాంతం చెందాయన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రతిక్షణం ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని, ఆడబిడ్డల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. మానకొండూర్ నియోజకవర్గం తెలంగాణ ప్రభుత్వం పాలనలో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం తాను ప్రభుత్వ ఉద్యోగాన్ని వద్దనుకొని తెలంగాణ ఉద్యమంలో 14సంవత్సరాలు కేసీఆర్ వెంట నడిచి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని రసమయి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పుకుంటున్న ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పదివేల అబ్ధిదారులకు 100కోట్లు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గ ప్రజలు గతంలో సాగునీరులేక చెరువులు, కుంటలు ఎండిపోతుంటే పట్టించుకున్న పాపాన లేరని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించిన గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా సొంత జాగా ఉన్నవారికి రూ.3లక్షల రూపాయలను ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని దళితులందరికి దళితబంధు, బీసీ కులవృత్తులకు ఒక లక్ష రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఏనాడైన ప్రజల సమస్యలను పట్టించుకోలదని ఆరోపించారు. పల్లెల్లో కొత్త బిచ్చిగాళ్లు తిరుగుతున్నారు. ప్రజలు తస్మాత్ జాగ్రత్త అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను ఆదరించాలని కోరారు. అనంతరం వహిళ సంక్షేమ వేడుకల సందర్భంగా మహిళ ప్రజాప్రతినిధులకు అధికారులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్ పర్సన్ విజయ, మానకొండూర్ ఎంపీపీ ముద్దసాని సులోచన, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, సిద్దం వేణు, నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గంబీరావుపేటలో ముగ్గుల పోటీలు

*గంబీరావుపేట, ప్రభాతవార్త:*



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్‌లో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. డీగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినీలు మగ్గుల పోటీలలో పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి ఎల్ అశ్విని, ద్వీతీయ బహుమతి రేవతి, తృతీయ బహుమతి మానస, కన్సలేషల్ బహుమతులు లావణ్య, శ్రీవాణిలు గెలుపొందినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఎఎస్సై ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దాసులతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం విద్యార్ధినిలు తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్ధీనులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయనున్నారు.

## ధాన్య కొనుగోలు డబ్బుల జాడేది అంటున్న రైతులు

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లోని రైతు విక్రయ సొమ్ము చేతికి రాక నెల దాటిందని, ఇప్పటి వరకు డబ్బులు ఖాతాల్లో జమ కావడం లేదని రైతులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. చిగురుమామిడి మండలంలో సింగిల్‌విండో, డీసీఎంఎస్, ఐకేపీతో కలిపి మొత్తంగా 18 కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్య విక్రయ సొమ్ము దాదాపు నెల రోజుల దాటినప్పటికి ఇప్పటి వరకు రైతు ఖాతాల్లో జమ కాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇక చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు ఏప్రిల్ నెలలో కొనుగోలు జరిపినప్పటికి డబ్బుల ఖాతాల్లో నేటి వరకు కూడా జమ కాలేదని అంటున్నారు. డబ్బులు ఎందుకు సకాలంలో జమ కావడం లేదనే విషయాన్ని సదరు నిర్వహకులను, సిబ్బందిని, రైతులు అడిగతే ఎవరు కూడా సరైన సమాధానం ఇవ్వడం లేదని, మా చేతుల్లో ఏమీ లేదని, అక్కడి నుండి వస్తే మేము ఖాతాల్లో జమ చేస్తాం అని చేతులు దులుపుకుంట్నూరు. అంటే కేంద్రాల ప్రారంభం నుండి, సకాలంలో తూకం వేయాలని, తరుగు తీయవద్దని, డబ్బులు ఖాతాల్లో జమ చేయాలని ప్రాధేయపడేది కేవలం రైతులు మాత్రమే అని నిట్టూరుస్తున్నారు రైతు నేస్తాలు.

## రావికంటి రామయ్యగుప్త జయంతిని విజయవంతం చేయండి

*మంథని - ప్రభాతవార్త*

మంత్రకూట వేమన రావికంటి రామయ్యగుప్త 82వ జయంతి వేడుకలను ఈనెల 17న నిర్వహించనున్నామని దీనిని ప్రతి ఒక్కరు విజయంతం చేయాలని మంథని విద్యార్థి యువత అద్యక్షుడు కొండేల మారుతి అన్నారు. మంగళవారం పట్టణంలోని విద్యార్థి యువత కార్యాలయంలో ఆయన జయంతి ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రపురి గడ్డపైన ప్రభుత్వ విద్యకు 121 వసంతాలు నిండాయని దీనిని పురస్కరించుకుని విద్యారంగానికి కృషిచేసిన వారి జయంతి, వర్ధంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే రావికంటి రామయ్యగుప్త జయంతి వేడుకలు వాసవికన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామడుగు మారుతీరావు, తాటి బుచ్చయ్యగౌడ్, మేడగోని రాజమౌళిగౌడ్, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతాపార్టీ ధర్మపురి అసెంబ్లీ

## స్థాయి సంయుక్త మోర్చాల సమ్మేళనం

*ఎండపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సమావేశానికి అసెంబ్లీ లోని అన్ని మండలాలకు సంబంధించిన వివిధ మోర్చాల కార్యవర్గాలు,ముఖ్యనాయకులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా పెద్దపెల్లి మాజీ ఎంపి,జాతీయ కార్యవర్గ సభ్యులు డా.వివేక్ వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ వన్ రేషన్-వన్ నేషన్ నరేంద్రమోడీ ప్రభుత్వ విధానం అని అన్నారు.మూడేళ్లుగా 80 కోట్ల కుటుంబాలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత మోడీ సర్కార్దే అని అన్నారు.తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఉచితంగా మోడీ కరోనా వ్యాక్సిన్ అందించిన విషయాన్ని నాయకులకు గుర్తు చేశారు.తెలంగాణలో లక్షలాది మంది రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ.6 వేల చొప్పున అందిస్తున్నామని,రైతులకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఎరువుల కోసం 18 వేల కోట్ల రూపాయలు అందిస్తుందన్నారు.మానాన్న వెంటకస్వామి హాయంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు 33 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే అందులో 12 వేల కోట్లు ఖర్చుపెట్టి సంఘం అమలు మాత్రమే చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.కమిషన్ల కోసమే తుమ్మడి హట్టినుండి పనులు చేపట్టాక క్రింది నుంచి మీదికి నీళ్లు ఎత్తిపోస్తున్నారు.ధర్మపురిలో వారం రోజుల పాటు నీళ్ల లేవని ప్రభుత్వ ఏమో ప్రతి ఇంటికి నీళ్లు ఇస్తున్నామని గొప్పలు చెపుకుంటుందని విమర్శించారు.మోగా కృష్ణారెడ్డికి కాంట్రాక్టర్ ఇచ్చి ప్రపంచంలోనే ధనికుడిను చేసిన ఘనత సిఎం కెసిఆర్‌ది అని అన్నారు.మోదీ అందిస్తున్న పథకాలు ప్రజల వద్దకు చేర్చాలని,వారికి వివరించాలని,కేసులకు భయపడవద్దని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు,పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్,అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం,జిల్లా ఉపాధ్యాక్షులు గాజుల మల్లేషం,జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్,దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాడే సూర్యనారాయణ,బిజెవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ మంచే రాజేష్,మహిళ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతకింది అనసూర్య,గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి,రాంగోపాల్‌రెడ్డి,కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు,తుమ్మెనాల ఎంపిటిసి ఆకుబత్తిని తిరుపతి,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తంగేళ్లపల్లి చక్రపాణి,సంఘపు గంగారాం,బెజ్జారపు లవన్,మేడవేని శ్రీధర్,జిల్లా మోర్చాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కరువు

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్**

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల మండలం పదవ వార్డు చిన్న బోనాలలో ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక సదుపాయాల కల్పన జరగడం లేదని ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మౌళిక వసతులు చేపట్టాలని స్థానిక వార్డు కౌన్సిలర్ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొల్గం నాగరాజు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్లు, వాటర్ ట్యాంకు, అదనపు తరగతి గదులు, డిజిటల్ బోర్డు వసతులు కల్పించాలని, మున్సిపల్ కమిషనర్‌తో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం శతాబ్ద ఉత్సవాల పేరిట డబ్బు ఖర్చు పెడుతుంది కానీ పిల్లలు చదువుకునే స్కూల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందన్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఒక్కో వార్డులో ఒక్కోలా పరిస్థితులు ఉన్నాయని, అధికార పార్టీ కౌన్సిలర్లకు ఒకరకంగాను, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లకు మరో రకంగా నిధులు పంపిణీ చేస్తున్నారని, వార్డుల్లో వివక్ష తగదన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు బైకని వేణు, వంగ రవి, తుమ్మల పర్శరాములు, తుమ్మల సుధాకర్, కాసర్ల శ్రీనివాస్, మార్దుల సురేష్, మార్దుల మహేష్, మార్దుల పర్శరాములు, బోనాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశ్యపూర్వకంగానే అంబేద్కర్ విగ్రహాన్ని ఆనుకొని బొడ్రాయి గద్దె ఏర్పాటు

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.







పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహంను ఆనుకొని ఉద్దేశ్యపూర్వకంగా బొడ్రాయి గద్దెను ఏర్పాటు చేశారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు ఒక ప్రకటనలో ఆరోపించారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పత్తిపాక గ్రామంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. దీన్ని జీర్ణించుకోలేని గ్రామ అగ్రవర్ణాలకు చెందిన గ్రామ సర్పంచ్, సర్పంచ్ భర్త బద్ధం రవీందర్ రెడ్డి, నోముల వెంకట రెడ్డి, ఉప సర్పంచ్ బండారి శ్రీనివాస్, మెన్నేని వెంకటేశ్వర్ రావులు అంబేద్కర్ విగ్రహాన్ని ఆనుకొని బొడ్రాయి గద్దెను ఏర్పాటు చేయించారని ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోరాకుండా ఉండాలనే దురుద్దేశ్యంతో ఈ చర్యకు పాల్పడ్డారని వారు తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో స్థానిక ఎస్ఐ కూడా అగ్రవర్ణాలకే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. తాము దేవుళ్లకు వ్యతిరేకం కాదని, హిందూ సాంప్రదాయాలను తాము గౌరవిస్తామని, అయినప్పటికీ ఇక్కడ ఉద్దేశ్యపూర్వకంగా ఏర్పాటు చేసిన బొడ్రాయిని వెంటనే ఇక్కడ నుంచి వేరే వద్దకు తరలించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మాలు ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. దీనిపై అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, డిసిపి వైభవ్ గైక్వాడ్‌కు దృష్టికి కూడా తీసుకు పోయామని వారు తెలిపారు. దీనిపై విచారణ చేపట్టి బుధవారం లోగా సమస్యపై తమకు నివేదిక అందించాలని వారు పోలీసు అధికారులను ఆదేశించినట్లు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు తెలిపారు.

# ప్రశాంత కొనసాగుతున్న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సంప్లిమెంటరి పరీక్షలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్ సంప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి మోహన్ తెలిపారు.మంగళవారం జిల్లాలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనీఖి చేశారు. ఈ సందర్భంగా డిఐఈ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం 787 మందికి 742 మంది హాజరయ్యారు.45 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.రెండవ సంవత్సరం 115 మందికి 96 మంది హాజరయ్యారు.19 మంది గైర్హాజయ్యరని తెలిపారు. విద్యార్దులకు ఎలాంటి ఇబ్బందులు కల్గుకుండా చూడాలని అన్నారు.

# నేడు ముత్తారంలో గ్రామ సభ

ముత్తారం, ప్రభాతవార్త.

నేషనల్ హైవే కింద భూములు పోయే రైతులతో నేడు ముత్తారం గ్రామ పంచాయతీ వద్ద ఉదయం 11గంటలకు సమావేశం జరుగుతుందని తహశీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో తెలిపారు. మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి అధ్యక్షతన ఈ గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రోడ్డులో భూమి పోయే ముత్తారం గ్రామ శివారు రైతులు హాజరు కావాలని తహశీల్దార్ కోరారు.

# లక్ష సాయం పథకం గడువు పొడగించాలి

**- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఇటీవల మంచి ర్యాల సభలో రాష్ట్రంలో ఉన్న కొంత మంది బిసి కులాల వారికి కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయలు సహాయం చేస్తామని ప్రకటించడం సంతోషకరమైనప్పటికీని, బిసిలో ఉన్న మిగతా కులాల వారికి ఈ పథకాన్ని వర్తింపజేయకపోవడం వల్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చెందుతున్నారని, బిసికి చెందిన అన్ని కులాల వారికి ఈ పథకాన్ని వర్తింపజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఈ పథకం గడువు పొడగించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్యతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ పథకం గడువు ఈ నెల 20 వరకు ఉండటం వలన లబ్ధిదారులు దీనికి సంబంధించిన ధ్రువీకరన ఫత్రాలు తీసుకోవం కోసం మీ సేవ కేంద్రాల వద్ద, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పథకం గడువు పొడగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బిసి బంధు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు టి.రమేష్ కుమార్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, కుమారస్వామి తదితరులున్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**

**-ఎస్సై రమాకాంత్**

కోనరావుపేట,ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్సై రమాకాంత్ అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో యువతులు ఉత్సహంగా పాల్గొని, వివిధ రకాలుగా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ మహిళల్లో రాజకీయ చైతన్యంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే మహిళలు మహారాణులుగా ఎదుగుతారని అన్నారు. పురుషులతో పాటుగా ఇప్పటికే మహిళలు ముందుకు సాగుతున్నారని అన్నారు. అదేవిధంగా పురుషులకు సమానంగా యాభై శాతం రిజర్వేషన్ కూడా కల్పించిందన్నారు. మహిళలకు ఏదైనా సమస్యలు తలెత్తినప్పుడు నేరుగా పోలీస్‌లను సంప్రందించానీ, మహిళల రక్షణే ప్రధాన ధ్యేయంగా పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోకల రేఖ, ఎంపీపీ చంద్రయ్య,ఎంపీటీసీ చారీ, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,ఎంపీడీవో రామకృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు

**-డిటివో కొండల్ రావు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా రవాణ శాఖ అధికారి కొండల్ రావు అన్నారు. మంగళవారం జిల్లాలో విద్యాసంస్థల బస్సులను తనీఖిలు నిర్వహించగా ఇల్లంతకుంట మండలంలో రెండు , చందుర్తి మండలంలో ఒక్కటి,వేములవాడ మండలంలో ఒక్కటి ఎల్లారెడ్డి పేట మండలంలో ఒక్కటి సీజ్ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా డిటివో మాట్లాడుతూ ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.విద్యా సంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో బస్సులను వెంటనే ఫిట్‌నెస్ చేసుకొవాలని పాఠశాల యాజమానులకు సూచించారు. 15 సంవత్సరాల దాటిన విద్యా సంస్థల బస్సులు ఎట్టి పరిస్దితిలో రోడ్లపై తిరగరాదని అన్నారు. బస్సులకు అన్ని దృవపత్రాలను ఉంచుకోవాలని అన్నారు.వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలో రవాణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ దేశానికే ఆదర్శం

**తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామి**
**అనేక రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటున్నాయి**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశంలో అనేక రాష్ట్రాల్లో తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం స్థానిక విరూపాక్షి గార్డెన్‌లో దశాబ్ది ఉత్సవాల సందర్బంగా తెలంగాణ మహిళా దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్,ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అన్ని వర్గాల వారిని ఏకతాటిపై తీసుకువచ్చి,ఆయా వర్గాల వారికి అండగా నిలిచిన వ్యక్తి మన ముఖ్యమంత్రి అని వివరించారు.ఆసరా పించన్లు మంజూరు చేయడం జరిగిందని,దివ్యాంగులకు మరో వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారని తెలిపారు.మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వందే అని అభివర్ణించారు.ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాల ద్వారా చేయడం జరుగుచున్నదని తెలిపారు.అంగన్వాడీ,ఆయా,ఎఎన్ఎంల వేతనాలు పెంచడం జరిగిందని అన్నారు.ఇంటింటికి నల్లానీళ్లు అందించడం జరుగుతుందని అన్నారు.జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి,సంక్షేమ ఫలాలను వివరించడానికి మహిళా దినోత్సవంను నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించడం,అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు.పెన్షన్లు,వడ్డీలేని రుణాలు,తదితర కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం మహిళలకు బాసటగా నిలుస్తుందని అన్నారు.స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతున్నదని,మహిళల అభ్యుదయానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, ఒంటరి మహిళా,గృహలక్ష్మి వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని అన్నారు.అంతకుముందు మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్ వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులు, సిబ్బందిని, మహిళా ప్రజా ప్రతినిధులను శాలువా,మెమోంటో,ప్రశంసా ప్రతాలతో సత్కరించారు. బ్యాంక్ లింకేజి క్రింద పట్టణ మహిళా సంఘాలకు 8 కోట్ల 29 లక్షల రుణాల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లత,ఆర్డీవో మాధవి, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సునీల్‌రెడ్డి నియామాకం



**మంథని - ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార వ్యవర్గ సభ్యునిగా మంథని నియోజకవర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి నియమించారు. రా ష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మంథని నియోజవర ్గంలో బారతీయ జనతాపార్టీని అభివృద్ధి చేయటంతో పాటు అధికార, ప్రతిపక్ష పార్ీ ్టలకు ధీటుగా తయారుచేసిన చందుపట్ల సునీల్‌రెడ్డి సేవలను గుర్తించి పార్టీ కార్యవర్గ సభ్యునిగా నియమించింది. ఈ సందర్బంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో బిజెపి పార్ ్టీ జెండాను ఎగురవేయటమే ధ్యేయంగా తాము పనిచేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా తనపైన నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర కార్యవర్గ సభ్యుడు వివేక్‌వెంకటస్వామి, రా ష్ట్రప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్, ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా ఇంచార్ ్జ రావుల రామ్‌నాథ్, జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, భూపాలపల్లి జిల్లా అధ ్యక్షుడు కన్నం యుగేందర్‌తో పాటు పార్టీ కుటుంబసభ్యులకు ఆయన కృతజ్ఞ ్ఞతలు తెలిపారు.

## గంజాయి కేంద్రంగా కరీంనగర్

**- పెద్దల ప్రోత్సహమే కారణం - ఎక్సైజ్ సూపరిండెంట్‌ను సస్పెండ్ చేయాలి**
**- బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త:** గంజాయికి కేంద్రంగా కరీంనగర్ మారిందని దీనికి ప్రభుత్వ పెద్దల ప్రోత్సహమే కారణమని బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు సమీప పట్టణ, గ్రామాలలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగుతున్నాయని యువత గంజాయికి బానిసై బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వం ఎక్సైజ్ సూపరిండెంట్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో గంజాయి విక్రేతలను పట్టుకున్నట్లు సంవత్సరం క్రింద హడవిడి చేసిన పోలీసులు ఇప్పుడు స్మగ్లర్లు బాహటంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి విక్రయిస్తున్న కూడా పట్టించుకోవడం లేదని బిఆర్‌ఎస్ నాయకుల ఒత్తిళ్లే దీనికి కారణమని ఆరోపించారు. ప్రజల జీవితాలను చిన్నబిన్నం చేస్తున్న గంజాయి అమ్మకాలకు అధికార పార్టీ నాయకులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**
**- ఘనంగా తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక దుర్గానగర్ ఆర్‌కె గార్డెన్స్‌లో నిర్వహించిన తెలంగాణ మహిళ్యా సంక్షేమ దినోత్సవానికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమంలో మనకు ఎదురులేదని, మహిళా సాధికారతలో తెలంగాణకు తిరుగులేదని అన్నారు మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు పదులు దాటిన అవ్వల వరకు అందరినీ కంటికి రెప్పలా కాపాడుతోంది సిఎం కెసిఆర్ అని అన్నారు.రాష్ట్ర సిద్ధించిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకించి మహిళల కోసం సుమారు 40 సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి, పకడ్బందీగా అమలు చేస్తున్నారని చెప్పారు. మహిళల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్న కెసిఆర్‌ను మూడవ సారి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జడ్పిటిసి ఆముల నారాయణ, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, ధరణి స్వరూప జలపతి, జనగామ కవిత సరోజిని, బాలరాజ్‌కుమార్, జంగపల్లి సరోజిని, సర్పంచ్ తుంగపిండి సతీష్, రామగుండం సిడిపిఓ పుష్పలత తదితరులున్నారు.

## మహిళల కారణంగానే
# కరీంనగర్ జిల్లా అన్ని రంగాల్లో ముందు

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్‌ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతోపాటు జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలు విజయవంతమవుతు అన్ని రంగాల్లో ముందుందంటేఏ అందుకు ప్రధాన కారణం మహిళలేనని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లాకు కేంద్రంలోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంలో జిల్లా కలెకర్ ఆర్.వి.కర్ణన్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తగా, బిఎల్ఓగా, వివిధ శాఖలలో పలు హోదాలలో అత్యుత్తమ బాధ్యతలను నిర్వహిస్తూ, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడంతో పాటు వాటిని విజయవంతం చేయండంలో మహిళలు ప్రధాన పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. మన కోసం అనునిత్యం శ్రమిస్తున్న మహిళల పట్ల కొందరు చులకన భావాన్ని చూపిస్తున్నారని, దానిని మానుకోవాలని సూచించారు. అత్యుత్తమ సేవలను అందిస్తున్న మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరానికి కరీంనగర్ నియోజకవర్గంలోని 762 స్వశక్తి సంఘాలకు బ్యాంకులింకేజి ద్వారా 66,99,29,000 చెక్కును, పట్టన పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా కరీంనగర్ నియోజకవర్గంలోని 29 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 3,30,00,00 చెక్కును అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి నియోజకవర్గంలో ఉత్తమ సేవలను అందించిన 20 మంది మహిళా ఉద్యోగులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనీల్‌కుమార్, డిప్యూటి మేయర్ చల్ల స్వరూపారాని, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మదు, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, సిడబ్ల్యూసి చైర్మన్ ధనలక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, సఖీ వన్ స్టాఫ్ లీగల్ కౌన్సిలర్ సంద్యారాణి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీలక్ష్మి, కార్పోరేటర్లు పాల్గొన్నారు.



## మల్యాల మహిళా కానిస్టేబుల్ కి దశాబ్ది ఉత్సవాల అవార్డు

**మల్యాల,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో మల్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మహిళ కానిస్టేబుల్ బొలుమాల లత కు దశాబ్ది ఉత్సవ అవార్డు లభించింది. ఈ మేరకు జగిత్యాల జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్‌డివో మాధురి, స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి చైర్మన్ తో పాటు, శిశు సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



## జిఎంలతో సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలోని అన్ని ఏరియాల జిఎంలతో, సేఫ్టీ, ప్రాజెక్ట్ ఆఫీసర్లతో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పిఅండ్‌పి జి.వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్యలు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓపెన్ కాస్టు గనులలో లైట్ మోటార్ వెహికిల్స్ కదలిక కోసం ప్రత్యేక రహదారి నిర్వహించబడాలని, జీవో ప్రకారం అనుసరించాలని తెలిపారు. అలాగే ఎల్‌ఎంవిఎస్ కోసం ప్రత్యేక రహదారి ప్రతీ ఓపెన్ కాస్టు గనిలో ప్రస్తుతం ఉన్న ప్రతీ రహదారి పొడవు వివరాలతో కూడిన దానిపై సమీక్షించారు. సమావేశంలో ఆర్జీ 1 నుంచి జిఎం చింతల శ్రీనివాస్, ఏరియా రక్షణాధికారి బండి సత్యనారాయణ, ఓసిపి 5 ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, డిజిఎం సేఫ్టీ అశోక్ కుమార్, డిజిఎం సివిల్ నవీన్, ఓసిపి 5 సర్వే అధికారి ఎండి.అలీ తదితరులున్నారు.



# రాష్ట్రాభివృద్ధిని కేంద్రం అడ్డుకుంటుంది : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

### - మహిళ ఒక శక్తి స్వరూపిణి



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఎమె ్మలే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళ సంక్షేమ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి తెలియజేసేందుకు జూన్ 2 నుండి 22వ తేది వరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. కరోనా సమయంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. తెలంగాణ వచ్చాకా అంగన్‌వాడీలకు, ఆశావర్కర్లకు వేతనాలు పెంచామన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం 50శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్‌యని, పార్లమెంట్‌లో 33శాతం మహిళలకు రిజర్వేషన్ కావాలని అసెంబ్లీతో తీర్మాణం చేసి పంపినా ఇప్పటికి బీజేపీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. మహిళ ఒక శక్తి స్వరూపిణి అని మహిళ లేదని దేశం లేదన్నారు. మహిళలు తమ స్వంత కాళ్లపై నిలబడి ఆర్థికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మీ ్మ పథకం కింద రూ. 108కోట్ల 49లక్షలు అందజేశామని, 75వేల మందికి బీడీ పెన్షన్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గం ఎన్నడూ లేని విధంగా గొప్పగా అభివృద్ధి చెందిందని, అన్ని వర్గాల, అన్ని కుల,మతాల సంక్షేమ కోసం పాటుపడుతున్న పార్టీ బీఆర్‌ఎస్ అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఇంటి వద్దకే వచ్చి ప్రజల కష్టాలు తెలుసుకొని వారి పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన ంతర ం ఉత్తమ ఉదో ్యగులను ఘనంగా సన్మానించి, కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మకరంద, ఆర్డీఓ వినోద్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీలు లావణ్యరాజేష్, సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీలు సరోజఆదిరెడ్డి, మారుసాయిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్రావ్‌లతో పాటూ ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు

### - కడుపులో బిడ్డ నుంచరి పండు ముసలి వరకు సంక్షేమ పథకాలు
### - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
### - ఘనంగా తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, మహిళా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్‌లను మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనంగా స్వాగతించారు. మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్‌లు పరిశీలించి, పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. అనంతరం తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలను ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సాధించిన విజయాలు ఘనంగా చాటాలని, రాష్ట్ర అవతరణ దధశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అనేక పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని అన్నారు. ఆడ పిల్ల పెళ్లి ఖర్చులు భరిస్తూ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంక్షేమం కోసం గతం ప్రభుత్వం అనుసరించిన విధానాలు, ప్రస్తుతం అమలవుతున్న పథకాలను బేరీజు వేసుకోవాలని అన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతోపాటు పిల్లలకు బాలామృతం అందిస్తూ వారి ఎదుగుదలలో ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ మాట్లాడుతూ కడుపులో ఉన్న బిడ్డ దగ్గర నుంచి పండు ముసలి వరకు ప్రభుత్వం ప్రతి దశలో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం 91 స్వశక్తి సంఘాలకు 7.75కోట్ల రూపాయల విలువజేసే రుణం చెక్కులను పంపిణీ చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన మహిళా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, ఈఈఆర్‌అండ్‌బి నర్సింహచారి, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులున్నారు.

# సింగరేణి ఎన్నికలు ఆగస్టు నెలలో నిర్వహించాలని నిర్ణయం

### - రెండు సంవత్సరాల కాలపరిమితికే మెజారిటీ సంఘాలు
### - ఈ నెల 24న మరో సమావేశం నిర్వహణకు నిర్ణయం
### - ఎన్నికల నోటిఫికేషన్ కూడా ఈ నెలలో వెలువరించే అవకాశం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో ఆగస్టు నెలలో కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి మంగళవారం జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత మూడు నెలల క్రితం మార్చి నెలలో జరిగిన నిర్ణయం ప్రకారం ఈ సమావేశాన్ని సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ ఈ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముఖ్యంగా ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని, ఈ ఎన్నికల కాలపరిమితి రెండు సంవత్సరాల కాలం పాటు కొనసాగుతుందని మెజారిటీ కార్మిక సంఘాలు అంగీకరించారు. అయితే టిబిజికెఎస్‌తోపాటు ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్ తదితర జాతీయ కార్మిక సంఘాల కూడా నాలుగు సంవత్సరాల కాలపరిమితి కావలంటున్నాయి. ఈ మేరకు ఈ నాలుగు కార్మిక సంఘాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఒక వినతి పత్రాన్ని కూడా సమర్పించారు. ఈ కాలపరిమితి వివాదాన్ని కార్మిక శాఖ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనే అంశంపై ఇంకా కార్మిక సంఘాల నాయకులలో ఎలాంటి స్పష్టత లేదు. కీలకమైన ఈ కాలపరిమితి నిర్ణయం తీసుకుని ఈ నెల 24న జరిగే సమావేశంలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకొని అదే రోజు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తారు. ఇది సవ్యంగా జరగకపోతే భవిష్యత్ ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదు. అలాగే ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ప్రభుత్వ అధికారుల అంగీకారం కూడా తీసుకుంటారు.



# సిఎం కేసీఆర్ అసమర్థ నిర్ణయాలతో రాష్ట్రం అప్పులపాలు



### - రాష్ట్రంలో ఊరుకో మినరల్ ప్లాంట్ పెడితే - రూ.4 వేల కోట్ల రూపాయలు ఖర్చు మాత్రమే
### - మిషన్ భగీరథతో రూ.40 వేల కోట్ల అప్పులు
### - కాళేశ్వరంతో ప్రజలపై రూ.1 లక్ష 20 వేల కోట్ల అప్పుల భారం
### - యాదాద్రితో రూ.40 వేల కోట్లు - రాష్ట్రాన్ని రూ.2 లక్షల అప్పుల ఊబిలోకి నెట్టారు
### - ధర్మపురికి తాగునీరు కావాలని అడిగినందుకు
### - డిసిసి అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్‌ను అరెస్టు చేయడంపై ఆగ్రహం
### - రోళ్లవాగు ప్రాజెక్టు కాంగ్రెస్ హయంలోనూ ఎంతో అభివృధి
### - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ అనాలోచిత అసమర్ధ నిర్ణయాలతో రాష్ట్రం లక్షల కోట్లలో అప్పులపాలు అయిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ధర్మపురిలో నాలుగు రోజులుగా నీళ్ల రావడం లేదు కానరావడం లేదా అని అన్నారు.ధర్మపురిలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల పక్షాన నిరసన వ్యక్తం చేయకుండా డిసిసి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.తాగునీళ్ల కావాలని అడిగితే అరెస్టు చేస్తారా ఇదేనా సుపరిపాలన అని నిలదీశారు.తుమ్మడి హెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును 100 మీటర్ల దిగువకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని అన్నారు.148 మీటర్ల బ్యారేజి నిర్మించేందుకు మహరాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకున్నా ఎందుకు నిర్మించలేదని కెసిఆర్‌ను నిలదీశారు.కాలువను రీడిజైనర్ పేరుతో ఒక్క లిఫ్ట్‌తో ఎల్లంపల్లికి చేర్చాల్సిన నీరు మూడు లిఫ్ట్‌లు ఏర్పాటు చేశారని,గోదావరి నది ప్రవాహాన్ని మళ్లింపు చేసే అవకాశముండగా 1,20,000 కోట్లు వెచ్చించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు.ఊరికో ప్లాంట్ ఏర్పాటుచేస్తే రూ.10 లక్షల చొప్పున రూ.1000 కోట్లు,పైపు లైన్,నీటి సరఫరాకు మరో 3000 కోట్లు మొత్తం 4000 కోట్లతో రాష్ట్ర ప్రజలందరికీ తాగునీరు అందించే అవకాశం ఉండగా రూ.40 వేల కోట్ల అప్పులు చేశారని అన్నారు.నీటి తరలింపులో కేవలం 20-30 కిలోమీటర్లు మాత్రమే క్లోరినేషన్ ఉంటుందని,భగీరథ నీరు డబ్బా నుండి జగిత్యాలకు వచ్చే సరికి క్లోరినేషన్ సున్నా అవుతోంది అన్నారు.మిషన్ భగీరథ నీరు నెలకు నాలుగు సార్లు బందు అవుతున్నాయని అన్నారు.సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన వ్యక్తం చేయకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఒక వైపు తాగునీరు సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతుంటే 2కెరన్ పేరిట డిజె పెట్టుకొని డాన్సులు చేసుడా దశాబ్ది ఉత్సవాలు అంటే అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిలదీశారు.తెలంగాణ వ్యవసాయం విద్యుత్ ఆధార పడిందని రాష్ట్ర పునర్ విభజనలో రాష్ట్రంలో ఆర్థిక భారం లేకుండా 4000 మెగా వాట్లకు ఒప్పందం చేస్తే 2400 మెగా వాట్లకు అతీలేదు గతిలేదని విమర్శించారు.సిఎం కెసిఆర్ తప్పుడు ఆలోచన విధానంతో రాష్ట్రాన్ని 2 లక్షల కోట్లు అప్పులు ఊబిలోకి నెట్టారని,నాలుగు రోజులుగా నీళ్ల ఇవ్వకపోవడం కారణం ఏమిటనీ,బాధ్యులైన అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ హయంలో 0.5 టిఎంసి సామర్థ్యంతో అందించిన దానికన్నా అదనంగా ఒక్క ఎకరానికి నీరు అందుతుందా అని నిలదీశారు.రోళ్లవాగు తెగిపోయి మత్స్య సంపద కొట్టుకుపోతే ఒక్క రూపాయి సాయం చేశారా అని,పొలాల్లో ఇసుక మేటలు వేస్తే ఒక రూపాయి ఇచ్చారా అని మంత్రిని నిలదీశారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ పత్రికల ద్వారా చర్చకు సిద్ధమని చెప్పడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పందించారు.వాస్తవాలు వెలిక్కి రావాలని,ఏ పథకంపై అయినా పత్రికా ముఖంగానైనా చర్చకు సిద్ధమేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.వాస్తవిక దృక్పథంతో ఆలోచించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్,గుంటి రాజేశ్వర్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మన్సూర్, ఎన్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, కిషన్,మోగిలి, పూర్ణచందర్‌రెడ్డి, గర్వందుల నరేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, మామిడి మహిపాల్,బోగ సందీప్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన చిరుతల రామాయణ మహోత్సవ కార్యక్రమం

## - ఆర్థిక సహాయం అందజేసిన యుప్ టివి అధినేత



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో చిరుతల రామాయణం మహోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ప్రాచీన కళళలను ప్రోత్సహించాలని, యువకులు ఈ ప్రాచీన నాగరికత పై అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జడల పద్మలత రమేష్, ఉప సర్పంచ్ చింతల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ పత్తి దేవేందర్ రెడ్డి,గురువులు సింగిరెడ్డి మోహన్ రెడ్డి, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, పాత్రదారులు కర్ర రవీందర్ రెడ్డి, నల్ల కోమల్ రెడ్డి, తోడెటి శ్రీనివాస్, రవి యాదవ్, తిరుపతి, ఓదెలు, ఐలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

**- ఆర్థిక సహాయం అందించిన యుప్ టివి అధినేత**

మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో జరిగే చిరుతల రామాయాణ కార్యాక్రమానికి ఆర్థిక సహాయం కావాలని సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, నర్సింగాపూర్ గ్రామ పెద్దలు యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ని అడగగా స్పందించి వెంటనే తన అనుచరుల ద్వారా 15,116 రూపాయలను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, వీణవంక మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ హామీద్, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ సమ్మిరెడ్డి, దసారపు లోకేష్, సమ్మిండ్ల చిట్టి, తాళ్ళపల్లి కుమారస్వామి, సమ్మిరెడ్డి, సిరిగిరి శేఖర్, తొట్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖ ఆధ్వర్యంలో రంగోలి ముగ్గుల పోటీలు

## - విజేతలకు బహుమతులు అందజేత



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగోలి ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీల్లో బోయిని అంజలికి మొదటి స్థానంలో నిలువగా ఎంపీపీ పడగల మానస, సర్పంచ్ అంకారపు అనిత, ఎస్ఐ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కందుకూరి రామాగౌడ్, రాపల్లి ఆనందం, పడగల రాజు, మహిళలు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహిళా సంక్షేమంలో మన తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం



**గంగాధర ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక మహిళా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంగాధర మండల కేంద్రంలోని విఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళ సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చావునోట్లో తలపెట్టి బరి గీసి నిలబడి కెసిఆర్ రాష్ట్రాన్ని సాధించిందని అన్నారు. పెదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ ద్వారా ఒక లక్ష నూటపదహారు రూపాయలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రామని అన్నారు. గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్‌లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టె గర్భిణీలను క్షేమంగా ఇంటికి వెళ్లేందుకు అమ్మఒడి పథకం, బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలను పంపిణి, ఆసరా పెన్షన్ల ద్వారా ఎంతోమంది వృద్దులకు వితంతులకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. అంగన్‌వాడి కార్యకర్తలుగా ఉన్నవాళ్లను అంగన్‌వాడి టీచర్లుగా చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రమేష్‌బాబను సత్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబును స్థానిక సంగీత నిలయంలో బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయవాదుల ఆహ్వానం మేరకు ఈ నెల 23 తర్వాత బార్ అసోసియేషన్ ఏర్పాటు కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ గుడిసె సదానందం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట రాజు, కార్యదర్శి నక్క దివాకర్, ఉపాధ్యక్షులు గడ్డం సత్యనారా యణరెడ్డి, లైబ్రరీ కార్యదర్శిమనోహర్, కార్యవర్గ సభ్యులు గంగరాజు, నర్సింగరావు, గంప రమేష్, శ్రీనివాస్, హన్మాండ్లు పాల్గొన్నారు.

# కాశీకి వెళ్లిన జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు



**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని పలువురు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు కాశీకి వెళ్లారు. ఈ మేరకు స్థానిక జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారిని దర్శనం చేసుకోగా, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీబాష్యం నవ్యకుమార్‌లు, సింహచలం జగన్‌మోహన్‌స్వామి వేద మంత్రాల సాక్షిగా వారికి పూజలు చేసి ఆశీర్వదించి పంపించారు. సకల మానవళి సంరక్షణ లోక కళ్యాణార్థం సేవాదళ్ సభ్యులు కాశికి దైవ దర్శనానికి వెళ్లారు.

# చొప్పదండిలో ఘోర రోడ్డు ప్రమాదం

## - ముగ్గురు మృతి







**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. ఎస్సై ఉపేంద్రచారి అందించిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు ముందు గల ప్రదాన రహాదారిపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. రెండు బైకులు వెగంగా డీకోనడంతో చొప్పదండి పట్టణానికి చెందిన బీమనాథుని నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన వేల్పుల మహేష్ యాదవ్, పాలకుర్తి చరణ్‌గౌడ్‌లు తీవ్రంగా గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా ఒకరు మార్గ మద్యంలో మృతిచెందగా మరొకరు ఆసుపత్రిలో మృతిచెందారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు.

# ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు



**చందుర్తి, ప్రభాతవార్త :**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో రంగోళి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళలకు యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు సిరిసిల్లలో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజల భద్రతనే లక్ష్యంగా పోలీసుశాఖ విధులు నిర్వహిస్తుందన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్ పోలీసుశాఖ పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుశాఖ విధులు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణం

**వేములవాడ, ప్రభాతవార్త :**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా లోకకళ్యాణం కొరకు వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్థానిక మహిళలతో సామూహిక లలిత సహస్రనామ విష్ణు సహస్రనామ పారాయణం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, అర్చకులు శరత్, తమ్మల వెంకన్న, అర్చకులు, మహిళలు, భక్తులు అధికారులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధిపైన నాడునేడు బేరీజు వేసుకోవాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మహిళల సంక్షేమంపైన నాడునేడు బేరీజు వేసుకోవాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మంథని ఎస్ఎల్బి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించన మహిళాదినోత్సవ వేడుకల్లో ఆయన జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వహయాంలో అంగన్‌వాడీ కేం ద్రాల్లో కనీస సౌకర్యాలు కూడ లేకుండా ఉండేవని కేవలం 54శాతం మాత్రమే గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించవారన్నారు. నేడు సింగరేణి సిఎస్ఆర్ నిదులతో అంగన్‌వాడీ కేంద్రాలకు మౌళిక వసతులు కల్పించటం జరిగిందన్నారు. వేతనాల్లో కూడా నాడునేడు అంన్‌వాడీ సిబ్బందికి తేడాలు ఉనా న్నయన్నారు. దేశంలో అంగన్‌వాడీ వర్కర్లకు అత్యధిక జీతాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. ఎక్కడా లేనివిధంగా స్థానిక సంస్థల్లో 50శాతం, పోలీసునియామాకాల్లో 30శాతం, రిజర్వేషన్ల కలి ్పస్తుందన్నారు. మాతాశిశు ఆసుపత్రిద్వార పేదమహిళలకు ఉచితంగా ప్రసవాలు చేస్తుందని కెసిఆర్ కిట్టుతో పాటు వారు ప్రోత్సా హకాలు అందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మహిళలకు ప్రతి దశలో ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందిస్తు వారికి అనీమియా నివారణకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకానికి నీతి అయోగ్ ప్రశంసలు లభించాయన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బాలికల విద్య కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. ఆడపిల్లల పెండ్లికి కళ్యాణలక్ష్మి పథకం ద్వార లక్ష నూటపదహారు రూపాయలు అందిస్తుందన్నారు. మహిళలకు అందిస్తున్న ప్రతి పథకాన్ని జిల్లా యంత్రాంగం అర్హులకు పారదర్శకంగా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్, భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ బక్కు శ్రీహర్షిణి, సిడిపివో పద్మావతి, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త శ్రీనివాస్, చల్లా నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం టిబిజికెఎస్‌తోనే సాధ్యం

**- యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల సమస్యలు టిబిజికెఎస్‌తోనే పరిష్కారం అవుతాయని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఓసిపి 3 ఎస్ఎన్‌డి సెక్షన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలు గుర్తింపు కార్మిక సంఘాలుగా 12 సంవత్సరాలు సింగరేణిలో ప్రాతినిధ్యం వహించి కార్మిక వర్గానికి ఎన్నో హక్కులు పోగొట్టాయని, అందులో డిస్మిస్, సస్పెండ్, షార్ట్ సీట్లు, విజిలెన్స్ వేధింపులు, బదిలీ ఫిల్లర్లను 9



సంవత్సరాలు పర్మినెంట చేయకపోవడం జరిగిందని అన్నారు. కార్మిక వర్గానికి ఎంతో నష్టం కలిగించిన జాతీయ కార్మిక సంఘాలు ఇప్పుడు వచ్చి ఏమో చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్తుంటే కార్మికులు నమ్మే స్థితిలో లేరని అన్నారు. టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత కార్మిక వర్గానికి 60కి పైగా హక్కులను సాధించడం జరిగిందని అన్నారు. కారుణ్య నియామకాలు పెండింగ్‌లో డిపెండెంట్ ద్వారా 15వేల 206 ఉద్యోగాలు, ఎక్స్ టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 4259 ఉద్యోగాలను మొత్తంగా 19,400పైచిలుకు ఉద్యోగాల్ని సింగరేణిలో నియామకాలు జరిపి యువ సింగరేణిగా చూడటం జరుగుతుందని అన్నారు. లాభాల వాటాను 16 నుంచి 32 శాతంగా ఇవ్వడం జరుగుతుందని, రెండు అదనపు పిహెచ్‌డిలను ఇవ్వడం జరిగిందని, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం కల్పించడమే కాకుండా ఇంటి నిర్మాణానికి తీసుకున్న 10లక్షల రూపాయలు వడ్డీని తిరిగి చెల్లించడం జరుగుతుందని, కోల్ ఇండియాలో లేని విధంగా 18 రకాల హక్కులను సింగరేణి కార్మికులు అదనంగా సాధించి పెట్టిన ఘనత టిబిజికెఎస్‌దేనని అన్నారు. టిబిజికెఎస్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న జాతీయ సంఘాలను కార్మికులు నమ్మవద్దని అన్నారు. ఫిట్ కార్యదర్శి అటుకుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ సెక్రటరీ కొంగర రవీందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రమౌళి, దాసరి శ్రీనివాస్, కొప్పుల శ్రీనాథ్, కసూ ్తరి రాజయ్య, జూపాక శ్రీనివాస్, లింగారెడ్డి, పైడిద్ద తదితరులున్నారు.

# ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షలు

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మంగళవారం ఉదయం ఇంగ్లీష్ పేపర్ 1 పరీక్షలో జనరల్, వొకేషనల్ కలిపి 1177 మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు 1035 మందికి గాను 971 మంది హాజరు కాగా, 64 మంది గైరా ్హజరయ్యారని, అలాగే వొకేషనల్ 142 మందికి గాను 130 మంది హాజరు కాగా, 12 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షకు 93.5శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని అన్నారు. మధ్యాహ్నాం జరిగిన ఇంటర్ ఇంగ్లీష్ పేపర్ 2 రెండ వ సంవత్సరం పరీక్షలో జనరల్, వొకేషనల్ కలిపి 252 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు 200 మందికి గాను 186 మంది హాజరు కాగా, 14 మంది గైర్హాజరయ్యారని, అలాగే వొకేషనల్‌లో 52 మందికి గాను 46 మంది హాజరు కాగా, 6 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. రెండవ సంవత్సరపు ఇంటర్ పరీక్షలకు 92.1శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఆమె తెలిపారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన డీఎస్పీ నాగేంద్ర చారి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అట్టహాసంగా సాగాయి. ఈ కార్యక్రమం ఎస్ఐ వెంకటేశ్వర్లు సమక్షంలో జరుగగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరిసిల్ల ఇన్‌ఛార్జి డీఎస్పీ నాగేంద్ర చారి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలను శాలువాతో సత్కరించి, బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి బి.భవానీ, ద్వితీయ బహుమతి కె.స్వప్న, ఎం.కళ్యాణిలు బహుమతులు పొందారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, సర్పంచ్ గాండ్ల సుమతి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మండల కో ఆప్షన్ షాదుల్ హుస్సేన్, ఎంపిటిసి కంచం మంజూల, మాజీ ఎఎంసి చైర్మన్ శీలం జాణాబాయి, ఎద్దండి నర్సింహ రెడ్డి తదితరులున్నారు.






## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గొట్టిముక్కుల సురేష్ రెడ్డి నియామకం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామికి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో నరేంద్ర మోడీ, అమిత్ షా నాయకత్వంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని సురేష్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ బిసి సంఘం నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును జాతీయ బిసి సంఘం నాయకులు, జెఎన్‌టియుహెచ్ జెఎసి రాష్ట్ర కన్వీనర్, మున్నూరు కాపు యూత్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుకు రాజముద్రను బహుకరించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాఠశాలపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పాఠశాలను దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్న వారి నుంచి తమకు రక్షణ కల్పించాలని ఇండియా మిషన్ పాఠశాల అడ్ హాక్ కమిట సభ్యులు కోరారు. మంగళవారం పాఠశాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ పాఠశాలతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు అక్రమంగా చొరబడి కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డిపై దాడి చేసి, పాఠశాల కరస్పాండెంట్‌గా ప్రకటించుకున్నారని తెలిపారు. రాజకీయ అండతోనే దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 23 ఏళ్లుగా పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడిన ధనుంజయ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ అంకరి కుమార్, మనోహర్, సుదర్శన్‌పనై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపిన వారు మరోసారి తమ జోలికి వస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. సమావేశంలో అడ్ హాక్ కమిటీ అధ్యక్షుడు మోసే, కార్యదర్శి కుమార్, కోశాధికారి రవి, సభ్యులు జాన్, బర్నబ, మోజెస్, సామ్యేల్ తదితరులున్నారు.

# విద్యార్థులు నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుంది

**- మృగశిర కార్తీ మొదలైనా వడ్ల కొనుగోలు పూర్తి కాలేదు**

**- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త :**
విద్యార్థులు నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ఆర్అండ్ కాలనీలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఫీజు రీఎంబర్స్‌మెంట్ రాక పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పోలీసు ఉద్యోగ అభ్యర్థులకు విదేశాలకు వెళ్లే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ రాక సరైన సమయానికి సర్టిఫికెట్లు అందక భవిష్యత్తు నాశనం అయ్యే పరిస్థితి ఉదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల బంగారు భవిష్యత్తును నాశనం చేసే విధానాలు మానుకొని వెంటనే ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తో పాటు నిరుద్యోగభృతి విడుదల చేయాలన్నారు. మృగశిర కార్తీ మొదలై వడ్లు కొనుగోళ్లు ఇంకా పూర్తికాకపోవడం విడ్డూరమన్నారు. పంట పొలాల్లో ఉండాల్సిన రైతులు, ఇంకా వడ్ల కల్లాల్లోనే ఉండడం దారుణమన్నారు. ప్రారంభంలో కొనుగోలు చేసిన వడ్ల పైసలు ఇంకా రైతుల ఖాతాల్లో జమకాకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఇంకెన్నాళ్ళు పడుతుందన్నారు. ఓవైపు రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు రైతులు, పేద ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేస్తారా, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా గెలిచి బడుగు, బలహీన వర్గాలకు, ముంపు గ్రామాల ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్, రూరల్ మండలాల అధ్యక్షులు పిల్లి కనకయ్య, వకుళాభరణం శ్రీనివాస , నాయకులు కత్తి కనకయ్య, ఎర్రం ఆగయ్య, ఎర్రం రాజు, శ్రీనివాస్‌రావు, పి.లింగారెడ్డి, లింగయ్య, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, నాంపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమేష్, ఎల్లయ్య, పర్శరాం, దేవరాజ్, సింగరయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 30 పడకల ఆసుపత్రి నిర్మించాలని

**- ఆసుపత్రి నిర్మాణాన్ని అడ్డుకున్న ప్రతిపక్ష నాయకులు**



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలో పది పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా నిర్మాణం పనులు చేపట్టేందుకు గుత్తేదారు మంగళవారం పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యంగౌడ్, బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్, ఉపసర్పంచ్ సిర్రం తిరుపతి పనులను అడ్డుకున్నారు. నూతనంగా ఏర్పడ్డ రుద్రంగి, భీమారం మండలాల్లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణంకు ప్రభుత్వం మంజూరు ఇవ్వగా చందుర్తిలో 10 పడకల ఆసుపత్రి నిర్మించడం ఏమిటని నిలదీశారు. పనులను ప్రారంభించేందుకు సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ ఆసుపత్రి వద్దకు చేరుకోగా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోగా నిర్మాణపు పనులను నిలిపివేశారు. రెండు మాసాల నుండి పనులు ప్రారంభం కావడంతో అసలు పనులు ప్రారంభమవుతాయా… నిలిచిపోతాయా అనే సందిగ్ధం నెలకొంది. సీఐ కిరణ్ కుమార్ జోక్యం చేసుకొని పాత ఆసుపత్రి క్వార్టర్స్ ను కూల్చి వేయించారు.

## చిన్నలింగాపూర్‌లో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకల సందర్భంగా తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో గ్రామస్థాయి మహిళా ఉద్యోగులను సర్పంచ్ అవినాష్‌రెడ్డి గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా ఉద్యోగులను సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**- సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు**



**చందుర్తి, ప్రభాతవార్త :**
విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బస్టాండ్ నుండి గూండ్లపల్లె వరకు ప్రధాన రహదారి వెంట నూతన ఎలక్ట్రిక్ పూర్లు, గూండ్లపల్లెలో ఉన్న లోవోల్టేజీ సమస్యను తీర్చడం కోసం నూతన విద్యుత్ లైన్ నిర్మాణం కొరకు భూమిపూజ చేశారు. దీని ద్వారా గూండ్లపల్లె వరకు స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయడంతో పాటు గూండ్లపల్లెలో ఉన్న గృహ వినియోగదారులకు లోవోల్టేజీ సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యుత్‌కు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సహకారంతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపిటిసి అబ్రహాం, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, సెస్ ఏఈ రాకేష్‌రెడ్డి, నాయకులు పడిగెల శ్రీనివాస్, చంటి ప్రసాద్, పడిగెల కొండయ్య, అంజయ్య, మాదాడి కరుణాకర్‌రావు, నగరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ పాఠశాలలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలు

**- విద్యార్థులకు బుక్కులు, పెన్నులను పంపిణీ చేసిన ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు బుక్కులు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత తక్కువ ఖర్చుతో ఉత్తమ సాంకేతిక విద్యనభ్యసించడానికి ఉత్తమ మార్గం పాలిటెక్నిక్ విద్య

**- పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్**




**వేములవాడ, ప్రభాతవార్త :**
అత్యంత తక్కువ ఖర్చుతో ఉత్తమ సాంకేతిక విద్యనభ్యసించడానికి ఉత్తమ మార్గం పాలిటెక్నిక్ విద్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్ అన్నారు. వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాలిక్వెస్ట్ పేరిట రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లోమా తర్వాత వివిధ ప్రభుత్వరంగ, ప్రైవేటుశాఖల్లో ఉద్యోగం పొందవచ్చని, స్వయం ఉపాధి చేపట్టవచ్చని తెలిపారు. ఈ సెట్ ప్రవేశ పరీక్ష ద్వారా నేరుగా ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చన్నారు. పాలిటెక్నిక్ ద్వారా ఇంజనీరింగ్ విద్యతో మొత్తం ఆరు సంవత్సరాల సాంకేతిక పరిజ్ఞానం ఉంటుందని, ప్రయోగాత్మక విజ్ఞానం ఉత్తమ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండడం వల్ల ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఫీజు రీఎంబర్స్‌మెంట్ కూడా పూర్తి ఆరు సంవత్సరాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాఖాధిపతులు ప్రభాకరాచారి, కృష్ణ మనోహర్, రాములు, రవీందర్, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేములవాడ బిఆర్ఎస్ టికెట్ రేసులో చల్మెడ లక్ష్మీనరసింహారావు

**- టికెట్ ఇస్తే పోటీ చేస్తా**

**- వ్యక్తిగత కార్యాలయాన్ని ప్రారంభించిన చలిమెడ**



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో మంగళవారం టిఆర్ఎస్ నాయకులు చలిమెడ లక్ష్మీనరసింహారావు వ్యక్తిగత కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చలిమెడ మాట్లాడుతూ వేములవాడ టిఆర్ఎస్ టికెట్ ఇస్తే తప్పకుండా పోటీలో నిలబడతానని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు చలిమెడ మెడికల్ కాలేజీ ద్వారా అనేక సేవలు అందిస్తున్నామన్నారు. రాజన్న ఆశీస్సులు ఉంటే ముందు ముందు మరెన్నో సేవలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాను.. అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే వారు పార్టీ కోసం పనిచేయాలన్నారు. టికెట్ తనకు కాకుండా చెన్నమనేని రమేష్‌బాబుకు ఇస్తే ఆయన తరఫున ప్రచారం చేస్తానని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయం ప్రకారమే నడుచుకుంటానని తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్ ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యాలయ ప్రారంభానికి నియోజకవర్గంలోని సర్పంచులు ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు వేములవాడలో కార్యాలయాన్ని ప్రారంభించడంతో బిఆర్ఎస్ క్యాడర్లో చర్చ మొదలైంది. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ గదానందరావు, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు

**- కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలు**

**- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సాంఘిక, సంక్షేమ విద్యాసంస్థలు నడుస్తున్నాయని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిధిగా, స్థానిక కౌన్సిలర్ సారంగం, కౌన్సిలర్ శ్రీపతి నరేష్, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ అతిధులుగా హాజరై జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. మానవహారం నిర్వహించారు. పాఠశాల, కళాశాల సాధించిన ఫలితాలు తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి సత్ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో మున్నూరు కాపు సత్రం ఏర్పాటుకు సన్నాహాలు

**మల్యాల, ప్రభాత వార్త:**
రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కొండగట్టు అంజన్న దేవస్థానం దర్శించే మున్నూరు కాపు భక్తుల సౌకర్యార్థం సత్రం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ హరి అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన కొండగట్టు అంజన్న దర్శనం అనంతరం మాట్లాడుతూ.... ఆరే దశరథం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు 10గుంటల స్థలంలో సత్రం నిర్మాణ భూమి పూజ కార్యక్రమం వచ్చే సెప్టెంబర్ 4న ఉంటుందన్నారు. మున్నూరు కాపు అన్ని రంగాల ప్రజా ప్రతినిధులు పార్టీల కతీతంగా అలాగే ఉద్యోగులు, అధికారులు, వివిధ రంగాల్లోని వాణిజ్యవేత్తలు అందరూ సహకరించాలని కోరారు. భూమి పూజ రోజున తెలుగు రాష్ట్రాల్లోని వివిధ దేశాల్లో ఉన్న మున్నూరు కాపులు హాజరై కొండగట్టు అంజన్న స్వామి దయకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొండగట్టు ఆంజనేయ స్వామి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరే దశరథం, మున్నూరు కాపు యువజన అధ్యక్షులు బండారి విజయ్, కార్యదర్శి క్యాస రఘునందన్ రెడ్డి, నాయకులు వొడ్నాల జగన్, గోపాల్, జంగిలి నిఖిల్, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# న్యూ విజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జీగ పంపిణీ



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట న్యూ విజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మజ్జీగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎండ తీవ్రతను బట్టి ప్రజలకు మజ్జీగ అందించి ఎండ తీవ్రత నుండి కాస్త ఉపశమనం కలిగించాలని న్యూ విజన్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జీగ పంపిణీ కార్యక్రమం చేపట్టామని న్యూ విజన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ తెలిపారు. ప్రెసిడెంట్ అశోక్, జనరల్ సెక్రటరీ జయరాజ్, ట్రెజరర్ ప్రసాద్, దైవజనులందరూ సహకరించి పాలుపంచుకున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం ఇలాంటి సామాజిక కార్యక్రమాలు న్యూ విజన్ పాస్టర్స్ చేపట్టడం జరుగుతుందన్నారు. మజ్జీగ పంపిణీ కార్యక్రమం చేయడానికి సహకరించిన పాస్టర్స్ అందరికి కృతజ్ఞతలు అని, పాలుపంచుకున్న ప్రజలందరికి దీవెనలు అందించారు.

# గొర్రెల పెంపకం యూనిట్లకు 42 లక్షల రుణాల పంపిణీ



**మల్యాల, ప్రభాత వార్త:**
కేడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో మల్యాల సింగిల్ విండో పరిధిలోని సర్వాపూర్, ముత్యంపేట, తాటిపల్లి గ్రామాలకు చెందిన ఐదుగురికి 42 లక్షల విలువ చేసే గొర్రెల పెంపకం యూనిట్లకు రుణాలను మంగళవారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి పంపిణీ చేశారు. ఈ మేరకు సర్వాపూర్ కు చెందిన ముగ్గురికి ముత్యంపేట, తాటిపల్లికి చెందిన ఒక్కొక్కరికి యూనిట్లు మంజూరు కాగా ఈ మేరకు సదరు ప్రొసిడింగ్ చెక్కులను దీర్ఘకాలిక రుణాల ద్వారా స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విండో సీఈవో మిట్టపల్లి గోవర్ధన్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం నూకపల్లిలోని ఆదర్శ పాఠశాలలో ఉన్నత తరగతులకు టిజిటి - తెలుగు, టిజిటి - హిందీ, టిజిటి - సోషల్, పిజిటి - తెలుగు, పిజిటి - ఇంగ్లీష్ సజ్జెక్టులను గంటల ప్రాతిపదికన బోధించుటకు అనుభవం, అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సరిత దేవి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 19 సోమవారం తమ విద్య అర్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికేట్లు ఒక సెట్ జిరాక్స్ ఫోటోగ్రాఫ్‌తో ఉదయం 10.30 కి నేరుగా సంప్రదించవలేనని పాఠశాల ప్రిన్సిపల్ డి. సరిత దేవి తెలిపారు.

## అనారోగ్యంతో ఏఎన్ఎం మృతి



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
మండలంలోని మంగపేట గ్రామంలో వైద్యశాఖలో సెకండ్ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న చిలుకపల్లి సునీత మంగళవారం మృత్యువాత పడ్డారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట నుంచి గత సంవత్సరం బదిలీపై మండలంలోని మంగపేట గ్రామముకు రావడం జరిగింది. మంగపేటలో విధులు నిర్వహిస్తున్న సునీత గత కొన్ని రోజులుగా అనారోగ్యము గురై ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృత్యువాత పడ్డారు. సునీత మృతి పట్ల మండలంలోని డాక్టర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సంతాపం వెలిబుచ్చారు. మృతురాలి భర్త మల్లయ్యతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని అడివిచెరువు కట్టపై పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలకు కాంగ్రెస్ నాయకుడు పులి ఇంద్రకరణ్‌రెడ్డి మంగళవారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. పులి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం తీవ్రత కారణంగా కూలీలు దాహంతో అల్లాడిపోకుండా మజ్జిగ ప్యాకెట్లు అందించాము అన్నారు. ఇటీవల ఐకేపి కొనుగోలు కేంద్రాలలో కూడా రైతులకు హమాలీలకు మజ్జగ ప్యాకెట్లు అందించడం జరిగింది అన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునికి సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :**
బీసీ సంక్షేమ సంఘం చందుర్తి మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నిక కాబడిన చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మోత్కుపల్లి మధు యాదవ్‌ను చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల ఐక్యతకు కృషిచేయాలని, అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీలను గుర్తించి వారి అభ్యున్నతికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుక పెంటయ్య, మధు సుదన్, కొమురయ్య, సుధాకర్, సాయికృష్ణ, విజయ్, గంగాదర్, అంజయ్య, మహేష్, నర్సయ్య, సతీష్, సాగర్, ప్రశాంత్, నరేష్, కృష్ణలు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన బొద్దుల



**ఎలిగేడు, ప్రభాతవార్త :**
ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన పల్లెర్ల నరసయ్య కూతురు హర్షితకు పెళ్లి నిశ్చయము కాగా నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి హర్షిత పెళ్లికి హార్థిక సహాయంతో పాటు పెళ్లి చీరను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి రాజు, జూలపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాసగౌడ్, నర్సాపూర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్, రియాజ్, అమ్ముల శ్రీనివాస్, బుర్ర సదానందం, చందు, రాజు, తిరుపతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**ఎలిగేడు, ప్రభాతవార్త :**
రైతుల అమాయకత్వాన్ని అసరాగా చేసుకుని ఎరువుల విత్తన యజమానులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష అన్నారు. మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి ఆదేవాల మేరకు జూలపల్లి మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ రేటుకు అమ్మితే దుకాణం దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# బద్దిపోచమ్మకు బోనమెత్తిన భక్తులు

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయం బద్దిపోచమ్మ అమ్మవారికి మంగళవారం భక్తులు బోనమెత్తారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు నెత్తిమీద బోనంతో డప్పు చప్పుళ్ల, మేళతాళాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం మొక్కు సమర్పించేందుకు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు అమ్మవారికి బోనం మొక్కుతో పాటు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



# తెలంగాణ దశాబ్ది వేడుకల పోస్టర్లతో ప్రజలకు అవగాహన

## - 15వేల పోస్టర్లు ముద్రించిన చల్లా

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం అవిర్భవించి దశాబ్ద కాలం కావటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు నేడు పేరుతో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి దశాబ్ది కాలంలో శతాబ్ది అభివృద్ధి అంటూ వివిధ పథకాలను వివరిస్తూ ముద్రించినపోస్టర్లతో గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం తెలంగాణలోనే అమలు అవుతున్న ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రజలకు అందిస్తుందని ఆయన అన్నారు. దీనిలో భాగంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుందగా ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రజలకు వివరించటానికి గాను తాను 15వేల పోస్టర్లను ముద్రించి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అంటిస్తున్నామని ఆయన ఆయన తెలిపారు. ఈ పోస్టర్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటైన 192 గురుకుల పాఠశాలలు, కెసిఆర్ కిట్టు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరాపెన్షన్,



రైతుబంధు, కంటివెలుగు, 24గంటల ఉచితవిద్యుత్, టిఎస్ ఐపాస్, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్‌భగీరథ, మిషన్‌కాకతీయ మొదలగు పథకాలను వివరిస్తూ పోస్టర్లను ముద్రించి గ్రామాల్లో అంటించారు. దీనితో ప్రజలకు ప్రభుత్వ పథకాలపైన మరింత అవగాహన కల్పించేవిధంగా దోహదపడుతాని ఆయన అన్నారు.

# కాళ్చేస్తున్న కోళ్ళ కళేబరాల వాసనతో ఇబ్బందులు

## శ్వాస తీసుకోవడం కష్టం అంటున్న వాహనదారులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

ఫౌల్ట్రీ ఫారంలో అనారోగ్య కారణాలతో చనిపోయిన కోళ్ళను యథేచ్ఛగా కనీస నిబంధనలు పాటించకుండా నిత్యం కాల్చివేస్తున్న కోళ్ళ కళేబరాల వాసనతో శ్వాస పీల్చుకోలేని విధంగా ఇబ్బందులు పడుతున్నట్లు సమీప ప్రదేశంలో వ్యవసాయం చేసుకుంటున్న పలువురు రైతులు, పాంబండ నుండి చిగురుమామిడి ఎల్లమ్మ ఆలయం వరకు ఉన్న ప్రధాన రహదారిపై వెళుతున్న వాహనదారులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఇది ఎక్కడ అని అనుకుంటున్నారా ? చిగురుమామిడి గ్రామ పరిధిలోని పాంబండ ఆలయానికి అతి సమీప దూరంలో ఉన్న ఈ కోళ్ళ ఫారం నుండి అనారోగ్యం కారణంతో చనిపోయిన కోళ్ళను, ఇతర వ్యర్థాలను కూడా పక్కనే కాల్చివేయడం వలన వాసన గాలిలో కలవడంతో సమీప ప్రాంతం అంతా కూడా పొగ మయంతో శ్వాస పీల్చుకోవడానికి కష్టం అవుతుందని వాహనదారులతో బాటు లంబాడిపల్లి గ్రామం వరకు కూడా సాయంత్రం సమయంలో కాల్చివేసిన వాసన విపరీతంగా వస్తుందని అంటున్నారు. ఇట్టి సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, మండల ఉన్నత అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. కోళ్ళ కళేబరాల కాల్చివేత వలన వచ్చే వాసన తొలగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని లేనిచో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించాలంటూ మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురిలో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ పట్టణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.కాంగ్రెస్ కౌన్సిలర్లు కలిసి గోదావరి నుండి బిందెలతో నీరు తీసుకువచ్చి తెలంగాణ తల్లి విగ్రహాన్ని కడుగుతూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ మంచినీటి సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.మంచినీటి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్యను పరిష్కరించడం లేదని ఆరోపించారు.గోదావరి నది పక్కనే ఉన్నప్పటికీ మంచినీటి సమస్యతో బాధపడడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అంతరాయం లేకుండా మంచినీటిని సరఫరా చేయాలని డిమాండ్



చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు సంగానబట్ల సంతోషి,జక్కు పద్మ,జరిగె అరుణ,కాంగ్రెస్ పార్టీ మహిళలు స్వప్న,వ వ ఎత,భూలక్ష్మి,సుకన్య,తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు

రామగిరి-ప్రభాతవార్త



సాధారణ ఎన్నికలు 2024 దృష్ట్యా మండలంలోని(47)పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినట్లు రామగిరి తహశీల్దార్ చల్లా రాంమోహన్ తెలిపారు.దీనిలో భాగంగా వ మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి,రామగిరి తహశీ ల్దార్, గిర్దవార్ లు పోలింగ్ కేంద్రం 287,288 ప్రైమరీ స్కూల్ లద్నాపూర్ గ్రామంలో తనిఖీ చేయటం జరిగిందన్నారు.అట్టి పోలింగ్ కేంద్రం చాలా సంవత్సరాల నుండి వినియోగంలో లేనందున శిథిలావస్థకు చేరుకున్నదని దీనికి ప్రత్యామ్నయంగా లద్నాపూర్ గ్రామపంచాయితీ భవనాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్ లో ర్యాంప్స్,త్రాగునీరు,ఎలక్ట్రిక్ మరియు నిత్యావసరాలకు సంబంధించి వాటిని తనిఖీ చేయడం జరిగిందని రామగిరి తహశీల్దార్ రాంమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి స్వగ్రామం వెంకట్రావ్‌పేట్‌లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ - రాధిక దంపతులు.అలాగే జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామానికి చెందిన అదరవేని రాజమల్లయ్య,తండ్రి అదరవేని పెద్దరాజం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్‌కుమార్-రాధిక.



# టిపిసిసి ఎన్నికల కమీషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యునిగా కాచే

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ ఎన్నికల కమీషన్ కోఆర్డినేషన్‌కమిటీ సభ్యునిగా మంథనికి చెందిన శశిభూష ణ్‌కాచేను నియమిస్తూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంగ ళవారం ఉత్తర్వులు జారీ చే శారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ అధ్యక్షతన పనిచేస్తున్న ఈ కమిటీలో శశిభూషణ్ కాచే సభ్యునిగా పని చేస్తారు. కాగా తన నియామాకానికి సహకరించిన ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేన జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీగా బెక్కం జనార్ధన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణలో జనసేన విస్తరణలో భాగంగా అధినేత పవన్ కళ్యాణ్ 26 నియోజకవర్గ ఇంచార్జీలను నియమించారు.ఇందులో భాగంగానే జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీగా బెక్కం జనార్ధన్‌ను పవన్‌కళ్యాణ్ నియమించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చడమే జనసేన లక్ష్యమని పవన్ కళ్యాణ్ సూచించినట్లు జనార్ధన్ పేర్కొన్నారు.జనసేన యూత్ వింగ్‌తో ప్రారంభమై ఈ స్థాయికి చేరిందన్నారు.వచ్చిన అవకాశాన్ని సరదాగా తీసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని పవన్ సూచించారన్నారు.ఏ పార్టీలోనూ ఇంత పెద్ద ఎత్తున యువతకు భాధ్యతలు అప్పగించారని ఇదే స్ఫూర్తితో గ్రామాల్లోని యువతను జనసేన వైపు మళ్లించాలని పవన్ సూచించినట్లు జనార్ధన్ పేర్కొన్నారు.జనసేనను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని,తనను నియమించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.

# బొడ్రాయి మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పోతారం గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి, పోచమ్మ బోనాల మహోత్సవంలో మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామ దేవతలను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు సన్మానించారు. ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని ఈ సందర్భంగా వారు గ్రామ దేవతలను వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# రజక సంఘ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.రజక సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శంకర్,కార్యదర్శి శ్రీను,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్,జిల్లా,మండల రజక సంఘం అధ్యక్షులు మర్రిపెల్లి నారా యణ,పో చాలు,రమేష్,హనుమండ్లు,శ్రీనివాస్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వోసి చెక్కు అందజేత

చిట్యాల, జూన్ 13

ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన పెద్దబావిగూడెం కాలనీలోని జి. పావనికి మంజూరు అయిన రూ. 2.50 లక్షల ఎల్వోసి చెక్కును మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య లబ్దిదారురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన సేవలు అందించడం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు.

## ఘనంగా బడుగుల జన్మదిన వేడుకలు

చిట్యాల, జూన్ 13 ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలో కనకదుర్గ దేవాలయ సెంటర్లో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్థానిక కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, గుండెబోయిన సైదులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు సాగర్ల గోవర్ధన్, జిట్టా బొందయ్య, జగిని భిక్షంరెడ్డి, శీలా సత్యనారాయణ, జిట్ట చంద్రకాంత్, బొబ్బల రామ్‌రెడ్డి, జయారావు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకై వినతి

చిట్యాల, జూన్ 13 ప్రభాతవార్త



మండలంలోని వట్టిమర్తి స్టేజి వద్ద జాతీయ రహదారిపై హెచ్చరిక బోర్డులు, స్టాపర్లు, ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ స్థానిక ఎస్ఐకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వట్టిమర్తి జాతీయ రహదారిపై స్టేజి ఉన్నట్లుగా ఎలాంటి హెచ్చరిక బోర్డులు, స్టాపర్లు లేకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఎస్ఐకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు దూదిగామ ప్రభాకర్, బోయిని మహేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ క్రైం, జూన్ 13 ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చేసి ప్రజాప తి నిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ము న్సిపల్‌వైస్‌చైర్మన్‌కుర్రా కోటేశ్వర్‌రావు( విష్ణు), చి ట్టిబాబునాయక్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, గుడిపాటి సైదులుబాబు, దారం మల్లేష్‌యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, మారం శ్రీనివాస్, న్యాయవాదులు బట్టు వెంకట్‌యాదవ్, ఎల్లయ్యయాదవ్‌తో పాటు ఎర్రయ్యయాదవ్, బిక్షంయాదవ్, మహేష్‌యాదవ్, దినేష్, నాగేంద్రచారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ లింగయ్యయాదవ్ అందరివాడని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం కలగ వారని పార్టీ పరంగా ఏ పనిచేసినా తనదైన ప్రత్యేకశైలిలో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు.

# నేడు ముత్తారంలో గ్రామ సభ

ముత్తారం, ప్రభాతవార్త.

నేషనల్ హైవే కింద భూములు పోయే రైతులతో నేడు ముత్తారం గ్రామ పంచాయతీ వద్ద ఉదయం 11గంటలకు సమావేశం జరుగుతుందని తహశీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో తెలిపారు. మంథని ఆర్డీఓ వీరబ్రహ్మచారి అధ్యక్షతన ఈ గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రోడ్డులో భూమి పోయే ముత్తారం గ్రామ శివారు రైతులు హాజరు కావాలని తహశీల్దార్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన ఎంఈవో

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం నుండి మండల విద్యావనరుల కేంద్రంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఎంఈవో ఏ. రాజయ్య పేర్కొన్నారు. ఈసారి కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఆరో తరగతి నుండి 10 వరకు చదువుతున్న విద్యార్థులకు, 6వ తరగతి వారికి 6 నోట్ బుక్స్ ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులకు 6 నోట్ బుక్స్, 8వ తరగతి విద్యార్థులకు 10 నోట్ బుక్స్, 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 20 నోట్ బుక్కులు, పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 20 నోట్ బుక్కులు ఇస్తున్నదని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 100 శాతం పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని ఎంఈవో రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, వెంకటేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికలాంగులకు పెన్షన్ పెంపు పై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మల్యాల, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్ వికలాంగులకు అందిస్తున్న పెన్షన్ కు అదనంగా ఒక వెయ్యి పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల మంగళవారం మల్యాల మండలం తాటిపల్లిలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు బెజ్జంకి చిన్న దుర్గయ్య, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు మల్లయ్య, కంపల్లి రామ్ మోహన్, లక్ష్మణ్, వెంకట గౌడ్, రాయమల్లు, మల్లయ్య, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీరు లీకేజి, కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

చిట్యాల రూరల్, జూన్ 13 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని రాచకాలువ నుండి వేసిన మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడం వలన అందులోని మంచి నీరు వృధాగా పోవడంతో పాటు రాచకాలువలోని మురుగు నీరు ఈ పైప్‌లైన్‌లో కలుస్తున్నాయని, ఈ నీటిని తాగిన ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆ గ్రామ ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశబోయిన స్వరూప నర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా అధికారులకు ఫిర్యాధు చేసినా స్పందించ లేదని వాపోయారు. మంగళవారం మిషన్ భగీరథ ఏఈని కలిసి సమస్యను తెలిపారు. నీరు కలుషితం కాకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఏఈ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పినట్లు ఆమె తెలిపారు. నీరు లీకేజి అయి కలుషితం కాకుండా మరమ్మత్తులు చేపట్టకపోతే కాలనీవాసులతో పాటు గ్రామస్తులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోలి సాయికిరణ్, కూరాకుల బాలు, ఆరూరి పవన్, అంతటి ఆదిప్రకాష్, ప్రణయ్, బొడ్డుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిసి లోన్లకై కార్యాలయాల చుట్టూ జనం ప్రదక్షిణలు

## తహశీల్దార్,మీసేవా కేంద్రాల్లో జనాలు బారులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రంలోని కుల వృత్తులు చేతివృత్తులు,వారికి ఆర్థిక సహాయం చేస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం అందరికీ తెలిసిందే.ఇందులో భాగంగా మండలంలోని సోమవారం ఆయా గ్రామాల లబ్ధిదారుల ధృవీకరణ పత్రాలు కోసం తహశీల్దార్ కార్యాలయాల,మీసేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.సర్వర్ మోరాయించడంతో ధృవీకరణ పత్రాలు ఆలస్యం అవుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.తేది 20వ తేది చివరి తేది ఉండడంతో లబ్దిదారులు అధిక సంఖ్యలో రావడంతో తహశీల్దార్ కార్యాలయం జనాలు బారులు తీశారు.బిసి లోన్ల ధరఖాస్తుకై కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రాలు తప్పనిసరి కావడంతో ధృవీకరణ పత్రాలు కొరకు కార్యాలయాల చుట్టూ పడి గాపులు కాస్తున్నారు.20వ తేది గడువును పొడిగించాలని పలువురు లబ్దిదారులు పేర్కొన్నార

## సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ని గుర్తించి భాధితునికి అప్పగించిన రామగిరి ఎస్సై

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వకీల్ పల్లి ఫ్లాట్స్,సెంటినరీ కాలనీకి చెందిన రెమ్మ సత్యనారాయణ అతని యొక్క ఫోన్ ఎక్కడో పడిపోవడంతో రామగిరి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన రామగిరి పోలీస్ వారు సిఇఐఆర్ పోర్టల్ లో భాధితుని వివరాలు నమోదుచేసి ఫోన్ ని గుర్తించి మంగళవారం రోజు రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ ఆధ్వర్యంలో భాధితునికి ఫోన్ ని అందజేశారు.ఈ సంధర్బంగా ఎస్సై రామగిరి మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ పోగొట్టుకున్నచో,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఇఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు,ఇతర విలువైన వస్తువులు దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని,అంతేగాని తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని ఈ సంధర్బంగా తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

పోతనకాలనీలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అధికారులతో కలిసి సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. త్వరలో భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.వి.రమణ, ఇతర సివిల్ అధికారులున్నారు.

## ధృవపత్రాల కోసం నిరీక్షణ

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం బిసిలను ఆదుకునేందుకు కులవృత్తుల ఆధారంగా రూ. లక్ష ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం కొన్ని కులాలను ఎంపిక చేసి వారికి అందజేయాలని సూచించింది. ఇందుకోసం కుల, నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలను తప్పనిసరి చేసింది. దీంతో ఆశావహులు సర్టిఫికెట్ల కోసం మీ సేవా కేంద్రాలతో పాటు తహశీల్దార్ కార్యాలయాలకు పరుగులు పెడుతున్నారు. దీంతో ఒకేసారి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయడంతో సర్వర్ మొరాయిస్తుంది. దీంతో ఇటు ప్రజలు, మీ సేవా సెంటర్ల నిర్వాహకులు, అధికారులు తీవ్రంగా తిప్పలు పడుతున్నారు. ప్రజలందరూ తహశీల్దార్ కార్యాలయం, మీ సేవ కేంద్రాల చుట్టు తిరిగినా ఫలితం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వర్ ప్రాబ్లం లేకుండా చూడాలని, అలాగే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పట్టణ ప్రగతి, హరితోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- నగరపాలక సంస్థ చేసిన ప్రగతి నివేదికను ప్రజలకు తెలియజేయాలి
- పట్టణ ప్రగతి, హరితోత్సవంతో పాటు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- కరీంనగర్ నగరపాలక సంస్థలో అధికారులతో సమీక్షా సమావేశం
- ఏర్పాట్లపై సలహాలు, సూచనలు చేసి పనులను పరిశీలించిన మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమీషనర్ సేవా ఇస్లావత్
- సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగరపాలక సంస్థలో పట్టణ ప్రగతి, హరితోత్సవ వేడుకలు ఘనంగా చేయాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి, హరితోత్సవం, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కరీంనగర్ పర్యటనపై డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, కమిషనర్ సేవా ఇస్లావత్‌తో కలిసి మేయర్ యాదగిరి సునీల్‌రావు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రగతి, హరితోత్సవ వేడుకలు, మంత్రి కేటీఆర్ చేపట్టే అభివృద్ధి పనులు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాల ఏర్పాట్ల పనులపై అధికారులతో సూదీర్ఘంగా చర్చించారు. నగరపాలక సంస్థ ద్వారా పట్టణ ప్రగతి హరితోత్సవ వేడుకల్లో చేపట్టల్సిన కార్యక్రమాలు, కేటీఆర్ నగరపాలక సంస్థ కార్యాలయ సందర్శన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల ఏర్పాట్లపై సలహాలు సూచనలు ఇస్తూ, ఆదేశాలు జారీ చేశారు. ప్రణాళిక ప్రకారం చేయాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టే పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో పట్టణ ప్రగతి హరితోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. అధికారుల వేడుకల సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. బాధ్యత యుతంగా వ్యవహారించి నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన పట్టణ ప్రగతి, హరితోత్సవ ప్రగతి నివేదికను ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 16వ తేదీన పట్టణ ప్రగతి వేడుకలు నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ, రంగోలి కార్యక్రమాలతో ప్రారంభం చేస్తామన్నారు. నగరపాలక సంస్థలో మానవహారం చెపట్టి పద్మనాయక కళ్యాణ మండపం వరకు నగరపాలక సంస్థ అధికారులు, పారిశుధ్య కార్మికులు పలు విభాగాల సిబ్బందితో పెద్ద ఎత్తున ర్యాలీ చేపడుతామన్నారు. ప్రత్యేకంగా పారిశుద్య వాహనాలు, యంత్రాలతో ప్రదర్శన ర్యాలీ చేపడుతామన్నారు. మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా వాహనాల ర్యాలీ అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభం చేసి కలెక్టర్ రోడ్డు మీదుగా తెలంగాణ చౌక్, కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌచ్ చౌరస్తా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, నాఖా చౌరస్తా మీదుగా కాపువాడ నుండి కమాన్ చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ చేస్తామన్నారు. అనంతరం పద్మనాయక కళ్యాణ మండపంలో సభ నిర్వహించి నగరపాలక సంస్థ ద్వారా పట్టణ ప్రగతి నివేదికను ప్రదర్శిస్తామని తెలిపారు. అనంతరం ఎంపిక చేసిన ఉత్తమ కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, సిబ్బందితో కలిసి సహపంక్తి భోజనం చేస్తామని తెలిపారు. 19వ తేదీన హారితోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహిస్తామన్నారు. పద్మనగర్ ప్రాంతంలోని బుల్ సెమన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాల వద్ద వేడుకలు జరుపుతామన్నారు. పలు విడుతల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ సాధించిన హరిత విప్లవాన్ని ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపడుతామన్నారు. 21వ తేదీన కరీంనగర్ జిల్లా పర్యటనకు వస్తున్న పురపాలక ఐటీ శాఖ మంత్రి చేతుల మీదుగా నగరపాలక సంస్థ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తామన్నారు. వీటికి సంబంధించిన అన్ని ఏర్పాట్లపై అధికారులతో చర్చించి, పలు ఏర్పాట్లను పరిశీలించామన్నారు. ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశామన్నారు. నగరపాలక సంస్థ ఆవరణలో మంత్రి కేటీఆర్ చేతులమీదుగా అత్యాధునిక మాడన్ గ్రంధాలయం భవన నిర్మాణం, కాశ్మీర్ గడ్డ సమీకృత మార్కెట్ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమాలు చేపట్టి, నతూన సమావేశ మందరింతో పాటు అధునీకరణ చేస్తున్న పాత సమావేశ మందిరం ప్రారంభత్సోవం చేస్తామన్నారు. అంతే కాకుండా నగరపాలక సంస్థ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేసిన పౌర సేవా కేంద్రం నూతన భవనాన్ని కూడ ప్రారంభం చేసి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సిగ్నలింగ్ సిస్టమ్, పబ్లిక్ అడ్రసింగ్, ఎన్విరాల్ మెంట్ సెన్సార్ బోర్డు, ట్రాఫిక్ వాయిలేషన్, ప్రజలకు ఫ్రీ వై ఫై ప్రారంభం చేస్తామని తెలిపారు. అనంతరం పురపాలక శాఖ మంత్రి కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చల్ల స్వరూప రాణి, కమిషనర్ సేవా ఇస్లావత్, అదనపు కమీషనర్ స్వరూప రాణి, డిప్యూటీ కమిషనర్ త్రయంభకేశ్వర్, ఈఈ మహేందర్, కృష్ణప్ప, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పారిశుధ్య అధికారులు, స్మార్ట్ సిటీ అధికారులు పాల్గొన్నారు.


# మహిళల పక్షపాతి.. మన సిఎం కేసీఆర్

**దేశానికే తలమానికం మన తెలంగాణ రాష్ట్రం.. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సమాజంలో సగానికి పైగా ఉన్న మహిళల ఉజ్వల భవిష్యత్తుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దూర దృష్టితో ఎప్పటికప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించుకుంటూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, మహిళల పక్షపాతవాదిగా నిలిచి మహిళ సాధికారతే లక్ష్యంగా అడుగులు వేస్తున్న మన తెలంగాణ రాష్ట్రం మన దేశానికే తలమానికమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని సాయిరూప గార్డెన్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలోని ఆశేశంగా తరలివచ్చిన మహిళలు, ఈ వేడుకల్లో భాగంగా మహిళలు సంక్షేమ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కరీంనగర్ జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, హుజురాబాద్ ఆర్డివో హరిసింగ్‌లు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా 16మంది గర్భిణీ స్త్రీలకు సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీమంతం నిర్వహించారు. ఈ సందర్బంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు గతంలో కంటే అన్ని రంగాలల్లో ముందుకు వెళ్తున్నారని, విద్యరంగంలో బాలుర కంటే బాలికలు మెరుగైన స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. బాలికలు విద్యరంగంలో అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం బాలికల గురుకులాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందన్నారు. గతంలో 200 వసతి గృహాలు ఉంటే బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఒకవెయ్యికి పెరిగాయని అన్నారు. మహిళ రెసిడెన్షియల్ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వినోద్‌కుమార్ గుర్తుచేసారు. ఒక కుటుంబంలో మహిళ విద్యవేత్త అయితే ఆ కుటుంబం మొత్తం అన్ని విధాల సమాజంలో ముందుకు వెళ్తుందని వినోద్ కుమార్ అన్నారు. విద్యాభివృద్ధి కోసం లక్షలాది కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో గత ప్రభుత్వాలు కల్పించని సౌకర్యాలను నూతనంగా వసతి గృహాలను నిర్మిస్తుందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మూడు మెడికల్ కాలేజీలు ఉంటే.. ఈ రోజు ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి వల్ల 33మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్న ఘనత భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రానిదని వినోద్‌కుమార్ సగర్వంగా ప్రకటించారు. తెలంగాణలోని అన్ని వర్గాల విధ్యార్థులకు మరింత దగ్గర చేసారన్నారు. తెలంగాణ వస్తే... ఆనార్థాలు జరుగుతాయని, అసర్థత కాంగ్రెస్ నేతలు అన్న మాటలను పటాపంచలు చేస్తూ ఈరోజు 24గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర అభివృద్దే వారికి సమాదానమని వినోద్‌కుమార్ అన్నారు. తల్లిగారింటిపైన ఆధారపడి ఒంటరి మహిళగా జీవిస్తున్న మహిళలకు ఒంటరి మహిళ పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. సిఎం కేసిఆర్ మేదోమదనం చేసి మరో 10ఏళ్ల అభివృద్ధి రాష్ట్రంలో ఎలా జరగాలో ప్రణాళికలు రూపొందించారని వినోద్‌కుమార్ గుర్తుచేసారు. అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందన్నారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ అభివృద్ధి కోసం వంద కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరగానే ముఖ్యమంత్రి కేసిఆర్, ఐటి శాఖ మంత్రి కేటిఆర్‌లు 238కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసారని బోయినపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా సమావేశంలో స్వయం సమృద్ధి మహిళ సంఘాలకు ఒక కోటి 75లక్షల రూపాయల రుణాల చెక్కును జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయలతో కలిసి అధికారులకు, మహిళ సంఘాల నేతలకు అందజేసారు. అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో మహిళ చైతన్యం ఎక్కువగా కనపడుతుందని 18మంది ప్రజాప్రతినిధుల్లో 15మంది మహిళలే ఉండడం గొప్ప విషయమని గరిమా అగర్వాల్ అన్నారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమవుతుందని ఈ విషయం ద్వారా ప్రపంచానికి అవగతం అవుతుందన్నారు. అభివృద్ధి కోసం ప్రభుత్వం త్వరలో 238కోట్ల రూపాయలు మంజూరు చేయనుందని ఆమె తెలిపారు. ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ నిరంతరం కష్టించి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, కేసిఆర్ కిట్, గృహలక్ష్మి లాంటి అనేక పథకాలను రూపొందించిన వ్యక్తి సిఎం కేసిఆర్ అన్నారు. మహిళ సంక్షేమ దినోత్సవానికి అధిక సంఖ్యలో ఆర్పీలు మహిళ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలను పేర్చి తీసుకువచ్చి ఆటలు ఆడారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, జెడ్పిటిసిలు శ్రీరాం శ్యాం, బక్కారెడ్డి, గందె రాధిక, ఎంపిపిలు ఇరుముల్ల రాణి, వైస్ చైర్‌పర్సన్లు దేశిని స్వప్న, కొలిపాక నిర్మల, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస్, సమ్మయ్య, సింగిల్ విండో చైర్మన్లు కొండాల్‌రెడ్డి, సంపత్, కౌన్సిలర్లు, ఐసిడిఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఆర్పీలు, అంగాన్‌వాడి టీచర్లతో పాటు పలు శాఖల అధికారులు, వందల మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడిపల్లి, సారంగపూర్, బుగ్గారం
కరీంనగర్: కరీంనగర్ టౌన్, రూరల్, క్రైం, హుజూరాబాద్ టౌన్, రూరల్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం కమాన్‌పూర్, అంతర్గాం, రామగుండం
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364